నిజం చెప్పుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట మంగళవారం 28-010-2025 ఎడిటర్: కామళ్ల కాంతయ్య సంపుటి: 4 సంచిక:270 పేజీలు: 4 వెల: రూ.1/-





## అమెరికా కలలు కల్లలు

అమెరికాలో అడుగుపెట్టి ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలనుకున్న హర్యానా యువకుల కలలు కల్లలయ్యాయి. అక్రమంగా 'డంకీ' మార్గంలో దేశంలోకి ప్రవేశించేందుకు ప్రయత్నించిన సుమారు 50 మంది యువకులను అమెరికా అధికారులు అరెస్ట్ చేసి, బేడీలతో భారత్‌కు తిప్పి పంపారు. 25 నుంచి 30 ఏళ్ల వయసున్న ఈ యువకులంతా హర్యానాలోని జింద్, కైథల్ జిల్లాలకు చెందిన వారు.



### జూబ్లీహిల్స్ ప్రచార బరిలోకి

# సీఎం రేవంత్

- జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారానికి సిద్ధమైన సీఎం రేవంత్
- రెండు విడతలుగా సాగనున్న ముఖ్యమంత్రి ప్రచారం
- మతం పేరుతో బీజేపీ ఓట్లు అడుగుతోందన్న మహేశ్‌గౌడ్
- ఉపఎన్నికలో కాంగ్రెస్ గెలుపుపై ధీమా వ్యక్తం చేసిన టీపీసీసీ చీఫ్

**హైదరాబాద్,అక్టోబర్27,(నిజం చెప్పుతాం)**

జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నిక ప్రచార రంగంలోకి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా దిగనున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం ఆయన విస్తృతంగా ప్రచారం చేయనున్నారు. ఈ మేరకు సీఎం పర్యటన షెడ్యూల్ ఖరారైంది. ఇందులో భాగంగా ఒక భారీ బహిరంగ సభ, పలు రోడ్‌షోలలో ఆయన పాల్గొంటారు.కాంగ్రెస్ వర్గాల సమాచారం ప్రకారం రేపు జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలో భారీ బహిరంగ సభను నిర్వహించనున్నారు. 30, 31 తేదీల్లో తొలి విడత రోడ్‌షోలు ఉంటాయి. మళ్లీ నవంబర్ 4, 5 తేదీల్లో రెండో విడత రోడ్‌షోలలో సీఎం పాల్గొని ప్రచారం నిర్వహిస్తారు. ఈ ప్రచార కార్యక్రమాలపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రచారం రెండు విడతలుగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

### ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలని

# అమలు చేయాలి

## ఆటో డ్రైవర్లకు మద్దతుగా హరీష్ రావు

- వెంటనే ఆటో డ్రైవర్లకు బాకీ పడ్డ రూ.24 వేలు ఇవ్వాలి: హరీష్ రావు
- వేలాది మంది ఆటో రిక్షా డ్రైవర్ల దుస్థితిని పరిష్కరించకుండా మళ్లీ హైదరాబాద్‌లోకి అడుగుపెట్టవద్దు
- సమస్య పరిష్కారం చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేపడతాం



**హైదరాబాద్,అక్టోబర్27,(నిజం చెప్పుతాం)**

ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకునేందుకు బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి టి హరీష్ రావు గోకుల్ థియేటర్ నుంచి తెలంగాణ భవన్ వరకు ఆటోలో ప్రయాణించారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్ల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ ఆటో డ్రైవర్లకు ఇచ్చిన ఒక్క హామీ కూడా అమలు చేయకుండా మోసం చేసిందని ఆటో డ్రైవర్ల ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటి కిరాయిలు కట్టలేక, పిల్లల స్కూల్ ఫీజులు కట్టలేక తీవ్రంగా ఇబ్బంది పడుతున్నామని ఆటో డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఆటో కిస్తీలు కట్టలేక అప్పుల భాదతో ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నామని ఆటో డ్రైవర్ తెలిపారు. వేలాది మంది ఆటో రిక్షా డ్రైవర్ల దుస్థితిని పరిష్కరించకుండా మళ్లీ హైదరాబాద్‌లోకి అడుగుపెట్టవద్దని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని హరీష్ రావు హెచ్చరించారు. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో హామీ ఇచ్చినట్లుగా, ప్రతి డ్రైవర్‌కు చెల్లించాల్సిన రూ.24,000ను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్య పరిష్కారం చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేపడతామని హెచ్చరించారు. "రాహుల్ గాంధీ ఎన్నికల సమయంలో ఓట్ల కోసం ఆటోల్లో ప్రయాణించారు.



### పాక్-ఆఫ్ఘన్ చర్చల్లో

# ప్రతిష్టంభన

- ఉగ్రవాద నిర్మూలనపై తాలిబన్లు సహకరించడం లేదని పాక్ ఆరోపణ
- చర్చలు విఫలమైతే యుద్ధం తప్పదని హెచ్చరించిన పాక్ రక్షణ మంత్రి

**అక్టోబర్27,(నిజం చెప్పుతాం)**

పాకిస్థాన్, అఫ్ఘనిస్థాన్ మధ్య జరుగుతున్న శాంతి చర్చలు అర్ధాంతరంగా నిలిచిపోయాయి. ఉగ్రవాద నిరోధక చర్యల విషయంలో తాలిబన్ల వైఖరి 'అహేతుకంగా, వాస్తవాలకు దూరంగా' ఉందని పాకిస్థాన్ తీవ్ర ఆరోపణలు చేయడంతో చర్చల్లో ప్రతిష్ఠంభన ఏర్పడింది. ఈ మేరకు పాకిస్థాన్ మీడియా కథనాలు వెల్లడించాయి.ఈ నెల 16న ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన తర్వాత, దోహాలో తొలి విడత చర్చలు జరిగాయి.



### 6 వేల కుటుంబాలకు

# ఆరోగ్య భరోసా

- తిరుపతిలో ఆర్టీసీ ఉద్యోగుల కోసం కొత్త వైద్యశాల నిర్మాణం
- ఈ నెల 30న ప్రారంభించనున్న మంత్రి రాంప్రసాద్ రెడ్డి

**అమరావతి,అక్టోబర్27,(నిజం చెప్పుతాం)**

ఆర్టీసీ ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త అందించింది. వారికి ఉచితంగా మెరుగైన వైద్య సేవలు అందించేందుకు తిరుపతిలో అత్యాధునిక సౌకర్యాలతో కూడిన కొత్త వైద్యారోగ్య డిస్పెన్సరీని నిర్మించింది. పాత భవనం శిథిలావస్థకు చేరడంతో దాని స్థానంలో ఈ నూతన భవనాన్ని నిర్మించారు. ఈ నెల 30న ఈ డిస్పెన్సరీని ప్రారంభించేందుకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు.

### చైనాకు పునః ప్రారంభమైన

# విమాన సర్వీసులు

- ఐదేళ్ల క్రితం చైనాకు నిలిచిపోయిన విమాన సర్వీసులు
- ఐదేళ్ల విరామం తర్వాత కోల్‌కతా నుంచి చైనాకు బయలుదేరి వెళ్లిన ఇండిగో విమానం
- ఇటీవల పరిణామాలతో ఇరుదేశాల మధ్య మెరుగుపడిన ద్వైపాక్షిక సంబంధాలు



**న్యూఢిల్లీ,అక్టోబర్27,(నిజం చెప్పుతాం)**

ఐదేళ్ల సుదీర్ఘ విరామం అనంతరం భారత్ - చైనా మధ్య ప్రత్యక్ష విమాన సర్వీసులు పునఃప్రారంభమయ్యాయి. ఇండిగో సంస్థకు చెందిన విమానం 176 మంది ప్రయాణికులతో నిన్న కోల్‌కతా ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు నుండి చైనాలోని గ్వాంగ్జౌ నగరానికి బయలుదేరింది. ఈ పరిణామం ఇరు దేశాల మధ్య సంబంధాల పునరుద్ధరణలో ఒక ముఖ్యమైన ముందడుగుగా భావిస్తున్నారు.పూర్తి వివరాల్లోకి వెళితే, 2020 మార్చి వరకు ఇరు దేశాల మధ్య విమాన రాకపోకలు నిరాటంకంగా కొనసాగాయి.



### ప్రభుత్వ బడుల

# దుస్థితి

### విద్యార్థులు లేని స్కూళ్లలో తెలంగాణకు రెండో స్థానం

ప్రభుత్వ విద్యను అందరికీ అందుబాటులోకి తేవాలన్న లక్ష్యానికి క్షేత్రస్థాయి పరిస్థితులు భిన్నంగా ఉన్నాయి. దేశవ్యాప్తంగా వేలకొద్దీ ప్రభుత్వ పాఠశాలల్లో ఒక్క విద్యార్థి కూడా చేరడం లేదన్న చేదు నిజాన్ని కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ గణాంకాలు వెల్లడిస్తున్నాయి.



### మయన్మార్ సైబర్ కేంద్రాలపై

# దాడులు

- థాయిలాండ్‌కు పారిపోయిన వందలాది భారతీయులు
ఉద్యోగాల పేరుతో నిర్బంధించి నేరాలు చేయిస్తున్న ముఠాలు

**అక్టోబర్27,(నిజం చెప్పుతాం)**

మయన్మార్‌లోని సైబర్‌క్రైమ్ కేంద్రాలపై ఆ దేశ సైన్యం దాడులు చేయనుందన్న హెచ్చరికలతో భారీ కలకలం రేగింది. ఈ నేపథ్యంలో అక్కడి నుంచి సరిహద్దు దాటి థాయిలాండ్‌కు పారిపోయిన వెయ్యి మందికి పైగా బాధితుల్లో వందలాది మంది భారతీయులు ఉన్నట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి




### 'డిజిటల్ అరెస్ట్' మోసాలపై

# సుప్రీం సీరియస్

- 'డిజిటల్ అరెస్ట్' మోసాలపై సుప్రీంకోర్టు సుమోటో విచారణ
- అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు నోటీసులు జారీ

**న్యూఢిల్లీ,అక్టోబర్27,(నిజం చెప్పుతాం)**

దేశవ్యాప్తంగా పెరిగిపోతున్న 'డిజిటల్ అరెస్ట్' మోసాలపై సుప్రీంకోర్టు తీవ్రంగా స్పందించింది. పోలీసులు, న్యాయాధికారులమంటూ నకిలీ కోర్టు పత్రాలతో పౌరులను బెదిరించి డబ్బులు వసూలు చేస్తున్న మోసాలపై దాఖలైన కేసును సుమోటోగా విచారణకు స్వీకరించిన అత్యున్నత న్యాయస్థానం, సోమవారం అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు నోటీసులు జారీ చేసింది.జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జాయ్ మాల్య బాగ్చీలతో కూడిన ధర్మాసనం ఈ మేరకు విచారణ చేపట్టింది.

### విజయ్ సభ తొక్కిసలాట కేసు

# దర్యాప్తు చేపట్టిన సీబీఐ

- గత నెల 27న కరూర్‌లో విజయ్ సభలో తొక్కిసలాట
- ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న సిట్
- సిట్ దర్యాప్తును వ్యతిరేకిస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించిన టీవీకే



**అక్టోబర్27,(నిజం చెప్పుతాం)**

టీవీకే అధ్యక్షుడు, సినీ నటుడు విజయ్ సభలో జరిగిన తొక్కిసలాట ఘటన కేసు విచారణను కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ) చేపట్టింది. తమిళనాడు హైకోర్టు ఆదేశాలతో సీబీఐ రంగంలోకి దిగింది. గత నెల 27న కరూర్ లో జరిగిన తొక్కిసలాటలో 41 మంది మృతి చెందగా, 60 మందికి పైగా గాయపడిన విషయం తెలిసిందే. ఈ కేసును ఐజీ ఆశా గార్గ్ నేతృత్వంలోని సిట్ దర్యాప్తు చేపట్టింది.

# వీధికుక్కల సమస్య

- దేశానికి చెడ్డపేరు తెస్తున్నారు.. రాష్ట్రాలపై సుప్రీం ఫైర్
- వీధికుక్కల సమస్యపై రాష్ట్రాల తీరుపై సుప్రీంకోర్టు ఆగ్రహం
- చర్యల నివేదికలు సమర్పించకపోవడంపై తీవ్ర అసహనం



**న్యూఢిల్లీ,అక్టోబర్27,(నిజం చెప్పుతాం)**

వీధికుక్కల సమస్యను నియంత్రించడంలో రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్న తీరుపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ సమస్యపై తీసుకున్న చర్యలపై నివేదికలు దాఖలు చేయకపోవడం పట్ల తీవ్ర అసహనం ప్రదర్శించింది. రాష్ట్రాల నిర్లక్ష్యం వల్ల దేశానికి చెడ్డపేరు వస్తోందని ఘాటుగా వ్యాఖ్యానించింది.దేశవ్యాప్తంగా వీధికుక్కల బెడద, వాటి దాడులకు సంబంధించిన పలు పిటిషన్లపై సోమవారం సుప్రీంకోర్టు ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా, అనేక రాష్ట్రాలు ఇప్పటికీ చర్యల నివేదికలను సమర్పించకపోవడాన్ని న్యాయస్థానం తప్పుబట్టింది. "వీధికుక్కల సమస్య తీవ్రంగా ఉంది. ఈ విషయంలో మీరేం చర్యలు తీసుకున్నారో చెప్పడానికి నివేదికలు ఎందుకు దాఖలు చేయడం లేదు?

# చేట్ పూజ కోసం పనులు పర్యవేక్షిస్తున్న కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు





మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 27 నిజం చెపుతాం రామంతపూర్ డివిజన్ పరిధిలో నివసిస్తున్న బిహారీ వాసులు ప్రతీ ఏటా ఎంతో భక్తి శ్రద్ధలతో చట్ పూజ ను ఘనంగా నిర్వహిస్తారు ఈ పూజ ప్రధానంగా సూర్య భగవానుడి ఆరాధనకు సంబంధించినది రెండు రోజులపాటు జరిగే ఈ పండుగలో ప్రజలు నదులు చెరువులు కాల్వల తీరాలలో పూజలు నిర్వహించి సూర్యోదయం, సూర్యాస్తమయ వేళల్లో ఆరాధన చేస్తారు ఈ సందర్భంగా మహిళలు దీక్ష తీసుకుని ఉపవాసం పాటిస్తారు పూజలో భాగంగా అరటి కొబ్బరి చెరకు పండ్లు తీపి పదార్థాలతో సూర్యుడికి నైవేద్యం సమర్పిస్తారు. భక్తులు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని, సూర్య భగవానుని కటాక్షం కోరుకుంటారు రామంతపూర్ చెరువు వద్ద ఈసారి కూడా వందలాది మంది బిహారీ వాసులు పాల్గొని చట్ పూజ వేడుకలను ఉత్సాహంగా జరుపుకోనున్నారు. ఈ కార్యక్రమం సజావుగా సాగేందుకు కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు చిన్న చెరువు వద్ద అవసరమైన ఏర్పాట్లు ను లైటింగ్, శానిటేషన్ భద్రతా చర్యలు నీటి సదుపాయాలు వంటి అంశాలను సమీక్షించి పర్యవేక్షిస్తున్నారుకార్పొరేటర్ మాట్లాడుతూ రామంతపూర్ ప్రాంతం వివిధ సంస్కృతులకు నిలయంగా ఉండటమే గర్వకారణం చట్ పూజ వంటి పండుగల ద్వారా సాంస్కృతి సంప్రదాయం బలపడుతుంది అని పేర్కొన్నారు ఈ యొక్క కార్యక్రమంలో ఏఈ మౌనిక వర్క్ ఇన్స్పెక్టర్ మహేందర్ సురేష్ సింగ్ భగవాన్ సింగ్, కమలేష్, ఉదయ్ శర్మ, సందీప్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# జలమండలి డైరెక్టర్ అశోక్ రెడ్డిని కలిసిన ఉప్పల్ మాజీ శాసనసభ్యులు బేతి సుభాష్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 27 నిజం చెపుతాం ఉప్పల్ మాజీ శాసనసభ్యులు బేతి సుభాష్ రెడ్డి జలమండలి డైరెక్టర్ అశోక్ రెడ్డి కలిసి ఉప్పల్ డివిజన్లోని పలు సమస్యలను దృష్టికి తీసుకెళ్లడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉప్పల్ బిజెపి డివిజన్ అధ్యక్షులు మారినేని ఫణీంద్ర ప్రధాన కార్యదర్శి తీగ విఠల్ రావు ముదిరాజ్ పాల్గొన్నారు.



# మీనాక్షి నగర్ లో పర్యటించిన ఉప్పల్ ఎమ్మెల్యే

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 27 నిజం చెపుతాం చర్లపల్లి డివిజన్ పరిధిలోని మీనాక్షి నగర్ లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పర్యటించారు అక్కడ జరుగుతున్న రోడ్ వర్క్ నీ ఎమ్మెల్యే దగ్గర వుండి కాలనీ వాసుల తో కలిసి పరిశీలించారు డ్రైనేజీ సమస్యల గురించి అడగగా వెంటనే పనులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు.తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు సురేష్ గుప్త ప్రధాన కార్యదర్శి నర్సింగ్ రావు కాలని వాసులు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవును కలిసిన రామంతపూర్ కాంగ్రెస్ నాయకులు గరిక సుధాకర్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 27 నిజం చెపుతాం జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో రామంతపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ కుమార్ యాదవ్ ను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది ఈ కార్యక్రమంలో గరిక సుధాకర్ బండ వినీష్ కొంగుల శ్రీధర్ ఏరువ అశోక్ వినయ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



# పిర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి జన్మదిన వేడుకలు





**- ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్సీలు అద్దంకి దయాకర్, తీన్మార్ మల్లన్న**
**- ఆర్.వి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం**
**- శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, అభిమానులు**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 27 నిజం చెపుతా%శీ% పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి జన్మదిన వేడుకలు వివిఆర్ బ్యాంకట్ హాల్లో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానుల మధ్య ఘనంగా జరిగాయి ఈ వేడుకలలో ఎమ్మెల్సీలు అద్దంకి దయాకర్, తీన్మార్ మల్లన్న తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ మెంబర్ గోగుల సరిత బీ బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్ తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొనగా పలు మున్సిపల్ అధ్యక్షులు మండల అధ్యక్షులు కాంగ్రెస్ నేతలు కార్యకర్తలు అభిమానులు తుంగతుర్తి రవిని ఘనంగా సన్మానించి గజమాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు తుంగతుర్తి రవి



పిలుపుమేరకు వేడుకల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరు పూల బొకేలు కాకుండా నోటు పుస్తకాలు పెన్నులు బహుమతిగా అందించడం విశేషం అనంతరం ఆర్ వి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో సుమారు 100 మంది యువకులు రక్తదానం చేశారు ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ రక్తదాన శిబిరంలో పాల్గొన్న యువకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ప్రజావాణికి 104 ఫిర్యాదులు





నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 27 (నిజం చెపుతాం):- సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అంకిత్ అధికారులకు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమానికి 104 ఫిర్యాదులు అందాయి. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్, డీపీఓ శ్రీనివాస్, డీఆర్డీఓ సాయాగౌడ్, బోధన్ ఏసీపీ శ్రీనివాస్ లకు విన్నవించుకున్నారు. పెండింగ్ లో పెట్టకుండా ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిశీలించి, సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాల లో మిడ్ డే మీల్స్ ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ మణుగూరు అక్టోబర్ 27 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం ప్రభుత్వ జూనియర్ కళాశాల మణుగూరు నందు లయన్స్ క్లబ్ ఆఫ్ అశ్వాపురం స్టార్స్ లయన్స్ క్లబ్ ఆఫ్ మణుగూరు విజన్ లయన్స్ క్లబ్ ఆఫ్ మణుగూరు ల తరఫున కళాశాలలో ప్రతిరోజు భోజనం తెచ్చుకోలేని విద్యార్థుల కొరకు మధ్యాహ్న భోజన పథకాన్ని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గత సంవత్సరం నుండి కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయడం ద్వారా ఉత్తమ ఫలితాలు మరియు అడ్మిషన్ల సంఖ్యను పెరిగిందని ప్రశంసించారు ఈ కార్యక్రమంలో జిల్లా నోడల్ అధికారి హెచ్ వెంకటేశ్వర రావు పాల్గొన్నారు ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో హాజరు శాతం పెంచడానికి విద్యార్థుల ఆకలి తీర్చడానికి లయన్స్ క్లబ్ మరియు కళాశాల బృందం చేస్తున్న కృషిని ప్రశంసించారు ఇంకా ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎన్ సత్య ప్రకాష్ మణుగూరు క్లబ్ చాటర్ ప్రెసిడెంట్ పెళ్లారిశెట్టి హరిబాబు రీజినల్ చైర్మన్ మొత్తం శెట్టి నాగేశ్వరరావు మణుగూరు విజన్ ప్రెసిడెంట్ బి సురేష్ సెక్రటరీ కృష్ణ ట్రెజరర్ వి కిరణ్ ఫస్ట్ వైస్ ప్రెసిడెంట్ ఎండి కుర్షిద్ ఇంజనీర్ ఆదిత్యన్ డాక్టర్ కోటేశ్వరరావు గాజుల రమేష్ డాక్టర్ సమ్మయ్య డాక్టర్ బి వి సత్యనారాయణ జి నాగేశ్వరరావు మరియు కళాశాల సిబ్బంది పుర ప్రముఖులు పాల్గొన్నారు

# ఈవో కనుసనల్లోనే జి ప్లస్ త్రీ నిర్మాణాలు ?

**- జి ప్లస్ త్రీ అక్రమ నిర్మాణాలకు సహకరిస్తున్న అధికారులు**
**- నోటీసులకి పరిమితమైతే చర్యలు తీసుకునేది ఎవరు?**
**- ఈ ప్రజా పరిపాలనలో పరిపాలన ఉందా ?**
**- గిరిజన చట్టాలను తుంగలో తొక్కుతూ అక్రమ నిర్మాణాలు**
**- జి ప్లస్ త్రీ నిర్మాణానికి సహకరిస్తున్న ఎంపీ ఓ ఈ ఓ పై చర్యలు తీసుకోవాలి**





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి బూర్గంపాడు అక్టోబర్ 27(నిజం చెపుతాం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలంలో సారపాక పంచాయతీ పరిధిలోని ఆర్చి పక్కన మసీద్ రోడ్డులో జి ప్లస్ త్రీ అక్రమ నిర్మాణాల జోరు మండల పంచాయతీ అధికారుల అండదండలతో నిర్మాణాలు పూర్తి చేసుకుంటున్నాయి.. గిరిజన చట్టాలను తుంగలో తొక్కుతూ అక్రమ జి ప్లస్ త్రీ నిర్మాణాలు పూర్తికావచ్చినాయి. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న మండల పంచాయతీ అధికారులు. నోటీసులు అందజేశాము అంటూ ప్రత్యక్షంగానే అక్రమ నిర్మాణదారులకు సహకరిస్తున్నారు. నోటీసులు అందజేసిన తర్వాత మరి ఎటువంటి చర్యలు తీసుకోవాలో అధికారులకు తెలవదా అని అనుకుంటున్న ప్రజలు.గత కొన్ని నెలలుగా నోటీసులు ఇస్తూనే ఉన్నారు. అసలు అక్రమ నిర్మాణాలు జరిగేటప్పుడు పంచాయతీ మండల అధికారులు నిర్మాణ దారులకు నోటీసులు అందజేస్తారు మరి ఎన్ని నోటీసులు అందజేస్తారు. తర్వాత తీసుకోవాల్సిన చర్యలు ఏంటి అన్నది ఇక్కడ సమస్యగా మారింది. ఎవరు అడిగినా నోటీసులు అందజేశాము అంటున్నారు తప్ప తర్వాత ఎటువంటి చర్యలు తీసుకోవాలి ఎందుకు తీసుకోలేకపోతున్నారు అంతుచిక్కని ప్రశ్న. అంత పెద్ద భవనం పూర్తి కావస్తుంది అంటే మండలాధికారుల అండదండలు లేవంటారని గుసగుసలు వినిపిస్తున్నాయి.ప్రభుత్వ అక్రమ నిర్మాణాలని ఆపాల్సిన అధికారులు వారికి అండగా నిలబడుతూ జి ప్లస్ త్రీ నిర్మాణం పూర్తయ్యే వరకు సహకరిస్తున్నారు. ఇంత పెద్ద అక్రమ నిర్మాణం జరుగుతున్న ఎంపీ ఓ కు కానీ సారపాక పంచాయతీ ఈవో కు కానీ కనిపించ లేదంటారా లేదా ఇంకా ఏమైనా జరిగింటుందా అని చర్చించుకుంటున్న ప్రజలు. జి ప్లస్ త్రీ అక్రమ నిర్మాణానికి సహకరించుతున్న ఎంపీ ఓ లు పంచాయతీ ఈవో ల పై చర్యలు తీసుకోవాలి అని కోరుతున్న ఆదివాసి నాయకులు ప్రజలు. అనుమాతులు లేకుండా నిర్మాణం మొదలుపెట్టిన మొదలుకొని జి ప్లస్ త్రీ నిర్మాణం పూర్తికావచ్చేవరకు అనగా కొన్ని నెలలుగా నిర్మాణం జరుగుతున్న అడ్డుకోకుండా ఏం చేస్తున్నట్టు తెలియాల్సిన ప్రశ్న. మండల పంచాయతీ అధికారులు చేయవలసిన పనులు చేయకుండా జి ప్లస్ త్రీ అక్రమ నిర్మాణాలకు సహకరిస్తూ వారి నిర్మాణ పనులన్నీ పూర్తయ్యే విధంగా సహకరిస్తున్నారు అనడంలో ఎటువంటి సందేహమే లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి జి ప్లస్ త్రీ నిర్మాణ దారులకు అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకొని ఎంపీ ఓ , ఈఓ లపై చర్యలు తీసుకోని నిర్మాణాలను నిలుపుదల చేయవలసిందిగా కోరుతున్న ప్రజలు. మరి అధికారులు ఈ ప్రజా పరిపాలన ప్రభుత్వంలో ఎటువంటి నిర్ణయం తీసుకుంటారో ఎటువంటి చర్యలు చేపడుతారు వేచి చూడాల్సిందే.

# ప్రశాంతంగా ముగిసిన మద్యం దుకాణాల ఎంపిక



జయశంకర్ భూపాలపల్లి (నిజం న్యూస్)అక్టోబర్ 27: భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆధ్వర్యంలో 2025%-%27 సంవత్సరాలకు గాను మద్యం దుకాణాల ఎంపిక ప్రక్రియను జిల్లా కేంద్రంలోని ఇల్లందు క్లబ్ లో లాటరీ పద్ధతిలో నిర్వహించారు. ములుగు మరియు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలకు మొత్తం 59 మద్యం దుకాణాల ఎంపికకు లాటరీ ప్రక్రియ చేపట్టగా, అందులో 57 దుకాణాలకు ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా వీడియో గ్రఫీ మధ్య విజయవంతంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. గెజిట్ నంబర్ 49 చల్వాయి గ్రామం మరియు గెజిట్ నంబర్ 50 గోవిందరావుపేట, ములుగు జిల్లా మథ్యం దుకాణాలకు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ కమీషనర్ హైదరాబాద్ వారి ఉత్తర్వులు మేరకు లక్కీ డ్రా తీయడం నిలిపి వేశామని, తదుపరి ఉత్తర్వులు వచ్చేంతవరకు వాయిదా వేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా షాపు నెంబర్ 40కు అత్యధికంగా 77 దరఖాస్తులు రాగా, డ్రా ద్వారా 46 నెంబర్ దుకాణం ఎంపికైనట్లు తెలిపారు. డ్రా కార్యక్రమం పటిష్ట బందోబస్తు మధ్య నిర్వహించబడగా, ఎక్సైజ్ శాఖ అధికారులు, పోలీసు అధికారులు మరియు దరఖాస్తు దారులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఈ ఎస్ ఎస్ శ్రీనివాస్, డీఎస్పీ సంపత్ రావు, ట్రైని డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# శ్రీ బుగులోని వెంకటేశ్వరస్వామి జాతర వాల్ పోస్టర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే జీఎస్సార్



జయశంకర్ భూపాలపల్లి,గణపురం(నిజం చెపుతాం)అక్టోబర్ 27: భూపాలపల్లి నియోజకవర్గం రేగొండ మండలం తిరుమలగిరి గ్రామ శివారులో వచ్చే నెల 4వ తేదీ నుండి 8వ తేదీ వరకు జరిగే శ్రీ బుగులోని వెంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవములు(జాతర) - 2025 గోడ పత్రికను సోమవారం ఉదయం గణపురం మండలం బుద్దారం గ్రామంలోని శ్రీ పర్వత వర్ధిని రామలింగేశ్వర స్వామి వారి ఆలయంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రెండో తిరుపతిగా పేరుగాంచిన బుగులోని వెంకటేశ్వరస్వామి వారి జాతర కు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల ఏర్పాట్లను చేస్తున్నట్లు తెలిపారు. భక్తి, సేవ, సాంస్కృతిక పరంపరలను ప్రతిబింబించే ఈ జాతర ప్రజల ఐక్యతకు ప్రతీకగా నిలుస్తాయని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం జాతర ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జాతర బ్రహ్మోత్సవాలు ప్రజల ఆధ్యాత్మిక అభివృద్ధికి దోహదపడాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. భక్తుల సౌకర్యార్థం సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం ఇప్పటికే రూ.200 లక్షల నిధులు కేటాయించినట్లు, అట్టి అన్ని పనులు పూర్తి కావస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.

# 29వ జాతీయ యువజన దినోత్సవం కోసం జిల్లా స్థాయి పోటీలు

**-జిల్లా క్రీడల శాఖ అధికారి సి.హెచ్ రఘు**



జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) అక్టోబర్ 27: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల అనుసారంగా జిల్లా కలెక్టర్ అనుమతితో జిల్లా యువజన మరియు క్రీడల శాఖ, జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఆధ్వర్యములో 29వ జాతీయ యువజన దినోత్సవం కోసం జిల్లా స్థాయి యువజన ఉత్సవాలు "సాంస్కృతిక" మరియు " సైన్స్ అండ్ టెక్నాలజీలో ఇన్నోవేషన్" ఈ క్రింద తెలుపబడిన అంశాలలో పోటీలు నిర్వహించబడును.

1.జానపదనృత్యం(సమూహం)
3. జానపద పాట(సమూహం)
2.సైన్స్ మేళా (ఏదైనా ఇన్నొవేషన్ కి సంబంధించినధి)
4.లైఫ్ స్కిల్స్ కాంపోనెంట్: %ఱ%) కథా రచన, %ఱఱ%) కవిత్వం, %ఱఱఱ%)ప్రకటన, %ఱఙ%)పెయింటింగ్

సైన్స్ మేళా :
జిల్లా స్థాయిలో సైన్స్ అండ్ టెక్నాలజీలో ఇన్నోవేషన్ను ప్రతిబింబించేలా తమ ప్రాజెక్టులను ప్రదర్శించడం ద్వారా యువత మేళాలో పాల్గొనాలి. ఈ విభాగంలో పోటీ వ్యక్తిగతంగా మరియు సమూహానికి విడివిడిగా ఉంటుంది. పోటీలు ప్రాక్టికల్ అప్లికేషన్, పాదుపు ఆవిష్కరణలు, ప్రెజెంటేషన్ మరియు ఇంపాక్ట్ ఆధారంగా ఉంటాయి. సాధ్యమైనంత వరకు ఇప్పటికే ఉన్న వ్యవస్థల యొక్క నిష్క్రియ నమూనాలు/క్రాఫ్ట్ వర్కులను నిరుపించాలి. ఈ నేపధ్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మొదటి స్థానంలో గెలుపొందిన యువ కళాకారులను (యువతి యువకులు) రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేసి పంపబడును.

1. పోటీలు నిర్వహించు తేది మరియు ప్రారంభ సమయము త్వరలోనే తెలిచేయబడును.
2. పోటీలో పాల్గొనే యువ కళాకారులు జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చెందిన వారై ఉండాలి.

అర్హతులు మరియు ఇతర అంశాలు:
1. జిల్లా స్థాయి పోటీలలో పాల్గొనే యువతీ యువకులు వయస్సు పోటీ నిర్వహించు నాటికి 15 నుండి 29 సంవత్సరాలలోపు ఉండవలెను.
2. పోటీలో పాల్గొనే అంశానికి సంబంధించిన సామగ్రిని సంబంధిత కళాకారులు తమ వెంట తెచ్చుకోవలెను.
3. జానపద నృత్యము (బృందం) నందు (10) మంది సభ్యులు మించకూడదు. 15 నిమిషాల గరిష్ట కాలపరిమితి (సీడీలు, పెన్ డ్రైవ్ లను అనుమతించబడవు).
4. జానపద పాటల (బృందం) (10) మంది సభ్యులు మించకూడదు. రికార్డు చేయబడిన సీడీలు పెన్ డ్రైవ్ లు అనుమతించబడవు. వారు ప్రత్యక్షముగా ప్రదర్శించవలసి ఉంటుంది.
5. పోటీలలో తుదినిర్ణయము యువజన సర్వీసుల శాఖచే నియమించబడిన న్యాయనిర్ణేతలు నిర్ణయిస్తారు.
6. సంబంధిత అంశాలలో పాల్గొనే యువతీ యువకులు తమ ప్రవేశంను వారి బయో డేటాను యువజన సర్వీసుల కార్యాలయములో మరియు సంబంధిత సాంస్కృతిక కార్యక్రమము జరుగు స్థలము వద్ద దరఖాస్తు ఎంట్రీ కౌంటర్ల వద్ద తమ బయో డేటాను పూర్తి స్థాయిలో నింపి ఇవ్వగలరు. మరియు వయస్సు ధృవీకరణ కొరకు %ూ.ూ.జ% మెమో మరియు ఆధార్ కార్డ్ జిరాక్స్ కాపీ తో పాటు (2) రెండు పాస్ పోర్ట్ సైజు ఫోటోలను తీసుకొనిరాగలరు.

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ఆసక్తి గల యువతీ యువకులు / కళాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని జిల్లా యువజన మరియు క్రీడల అధికారి,సి.హెచ్ రఘు ఒక ప్రకటనలో తెలిపినారు. మరింత సమాచార కోసం కార్యాలయ పని దినములలో 9618011096 లేదా 8125113132 లను సంప్రదించి తగు సమాచారం పొందగలరని జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి సి.హెచ్ రఘు తెలిపారు.

# ఎలక్ట్రికల్ స్తంభాల స్థాపనను నిలిపివేయండి






రామగుండం అక్టోబర్ 27, (నిజం న్యూస్) గోదావరిఖని రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గత రెండేళ్లుగా..అభివృద్ధి పేరుతో స్థానిక పాలకులు మరియు మున్సిపల్ అధికారులు స్థానిక వ్యాపారుల జీవనోపాధిని నాశనం చేస్తూ,వారి ఆస్తులను కూల్చి వేస్తున్నారు.ఇప్పుడు వీధి దీపాల పేరుతో..ఇండ్ల బాల్కనీలను ధ్వంసం చేసి, 40 అడుగుల ఇనుప స్తంభాలను స్థాపించి,అధిక వోల్టేజ్ త్రీ ఫేస్ కరెంటు సరఫరా చేసేందుకు, ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.ఈచర్యలు ప్రజల ఆస్తులకు,జీవన భద్రతకు తీవ్ర ముప్పును కలిగిస్తున్నాయి. అభివృద్ధిని మేము స్వాగతిస్తాము,కానీ ప్రజల ఆస్తులను,ప్రాణాలను పణంగా పెట్టే,ఈ చర్యలు అభివృద్ధి కాదు. ముఖ్యంగా లక్ష్మీ నగర్,కళ్యాణ్ నగర్ వీధుల్లో ఈ ఇనుప స్తంభాల స్థాపన ప్రజలలో తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఇండ్లకు చాలా సమీపంలో అధిక వోల్టేజ్ వైర్లు వేయడం అత్యంత ప్రమాదకరం. రేపు ఏదైనా ప్రమాదం సంభవిస్తే,దానికి బాధ్యత ఎవరు వహిస్తారు? రక్షణ చర్యలు లేకుండా ఇటువంటి నిర్ణయాలు తీసుకోవడం సరైనది కాదు,అన్నారు.ఈ కార్యక్రమంలో..అశోక్ వేముల,గంట భవిత, ములుగు వెంకటేష్, జనగామ లక్ష్మీనారాయణ, తిరుపతి రెడ్డి,జనగామ తిరుపతి,విక్రమ్ సింగ్, ఆర్.ఎస్.వి.పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# ఈపీఎఫ్ విషయంపై వినతి పత్రం అందజేత



జద్మర్ల అక్టోబర్ 27, (నిజం చెపుతాం)మున్సిపాలిటీ ఔట్సోర్సింగ్ కార్మికుల కు %ం% ఉద్యోగులకు న్యాయం చెయ్యండి. ఈపీఎఫ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసర్ శ్రీనివాస్ మరియు శివ సీనియర్ అసిస్టెంట్కు వినతి పత్రం అందజేత . రాష్ట్ర కార్యదర్శి ఆకుల వెంకటేష్మోమవారంఈ. పీ.ఎఫ్ హైదరాబాద్ కార్యాలయం ఆధ్వర్యంలో నిధి ఆప్కానికత్ కార్యక్రమంలో భాగంగామున్సిపల్ ఆఫీసులో ఏర్పాటుచేసిన సమావేశంలో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఆకుల వెంకటేష్ మరియు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అధ్యక్షురాలు ఇందిరమ్మ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కృష్ణ ఆధ్వర్యంలో జిల్లా ఈపీఎఫ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసర్ శ్రీనివాస్ మరియు సీనియర్ అసిస్టెంట్ శివ లకు వినతిపత్రం ఇచ్చిన సందర్భంగా నాయకులు మాట్లాడుతూ2012 నుండి 14 వరకు పని చేస్తూనేటికీ2025వరకు చనిపోయిన 44 కార్మిక కుటుంబాలకు ఈపీఎఫ్ నుండి రావాల్సిన బెనిఫిట్ రాలేదని.ఈపీఎఫ్ కార్యాలయం నుండి విధించిన పెనాల్టీ రూపం లో ఈపీఎఫ్ కార్యాలయానికి 99 లక్షల రూపాయలు మున్సిపల్ కార్యాలయం నుండి చెల్లించారు. కానీ కార్మికులకు న్యాయం జరగలేదుఅని కార్మిక నాయకులు వా పోయారు. మున్సిపల్ కార్యాలయం నందు ఎవ్వరు కూడా ఈపీఎఫ్ కు సంబంధించిన అకౌంట్ ను సంబంధం లేదనే విధంగా అధికారులు వ్యవహరిస్తున్నందున కార్మికులకు న్యాయం జరగడం లేదని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు, కావున ఈ సమస్య త్వరగా పరిష్కరించాలని ఈరోజు ఏర్పాటుచేసిన ఈపీఎఫ్ అధికారులకు మరొకసారి వినతిపత్రం అందజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో కోశాధికారి విద్యాసాగర్,, యూనియన్ కార్యవర్గ సభ్యులు బాలస్వామి, అరుణ, చంద్రకళ, జంగమ్మ, కలమ్మ, పాల్గొన్నారు..

# విద్యార్థుల కోసం రామగుండం కమీషనరేట్ పోలీస్ ఓపెన్ హౌస్..





**- పోలీసు విధులపై ప్రత్యక్ష అవగాహన**
**- విద్యార్థుల ను ఆకట్టుకున్న డాగ్ స్క్వాడ్ ప్రదర్శన**
**- సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్త ఉండాలి...**



రామగుండం అక్టోబర్ 27, (నిజం న్యూస్)పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (ఫ్లాగ్ డే)కార్యక్రమాల్లో భాగంగా, సోమవారం రోజున, రామగుండం పోలీస్ కమీషనరేట్ హెడ్ క్వార్టర్స్ లో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్.ముఖ్య అతిథిగా.. పాల్గొని మంచిర్యాల డిసిపి భాస్కర్ ఐపిఎస్,పెద్దపల్లి డిసిపి కరుణాకర్ లతో కలిసి,ఓపెన్ హౌస్ కార్యక్రమం ప్రారంభించారు.విద్యార్థుల్లో చట్టపరమైన అవగాహన పెంచేందుకు గోదావరిఖని పట్టణంలో ని వివిధ కళాశాల,పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు దాదాపు 1000 మంది ఓపెన్ హౌస్ కార్యక్రమంలో.. పాల్గొన్నారు.విద్యార్థినీ విద్యార్థులకు ప్రజా రక్షణ, భద్రత సంబంధించిన పోలీసు చట్టాల గురించి, పోలీసు విధులపై,షీ టీమ్స్,భరోసా సెంటర్స్ గురించి,కమ్యూనికేషన్ సిస్టం గురించి ఫింగర్ ప్రింట్ డివైస్ ల వల్ల కలిగే ఉపయోగాల గురించి,బీడీ టీమ్ ఎక్విప్మెంట్, డాగ్ స్క్వాడ్,ట్రాఫిక్ ఎక్విప్మెంట్,రోడ్డు ప్రమాదాలు స్పీడ్ లేజర్ గన్,ట్రాఫిక్ రూల్స్,ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనల గురించి మరియు సైబర్ నేరాల గురించి పోలీసులు ఉపయోగిస్తున్న సాంకేతికత గురించి, షీటీమ్,భరోసా,గంజాయి ఇతర మత్తు పదార్థాలకు సంబంధించిన కిట్, తదితర స్టాల్స్ ఏర్పాటు చేసి సంబంధిత అధికారులు సిబ్బంది విద్యార్థులకు పూర్తిస్థాయిలో.. అవగాహన కల్పించారుఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ...పోలీస్ అమరవీరుల త్యాగాల సంస్మరణ వారోత్సవాల లో భాగంగా,రామగుండం పోలీస్ కమిషనర్లు పలు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని దానిలో భాగంగా..కమిషనరేట్ హెడ్ క్వార్టర్ లో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని,పోలీసులు కేవలం నేరస్తులను పట్టుకోవడానికే కాదు, సమాజంలో శాంతి భద్రతలు,చట్టపరమైన అవగాహన పెంపు కోసం నిరంతరం కృషి చేస్తున్నారు.దానిలో భాగంగా ప్రతి విద్యార్థి పోలీస్ వ్యవస్థ ఎలా పనిచేస్తుందో,సమాజంలో భద్రత ఎలా సాధ్యమవుతుందో తెలుసుకోవాలని సూచించారు.స్నిఫర్ డాగ్స్ తమ ప్రతిభతో ఆకట్టుకోగా, విద్యార్థులు ఆసక్తిగా వీక్షించారు.విద్యార్థుల్లో చట్టపరమైన అవగాహన పెంపు,పోలీస్ వ్యవస్థపై సానుకూల దృక్పథం కలిగించే లక్ష్యంతో కమిషనరేట్ పోలీస్ చేపట్టిన ఈ ఓపెన్ హౌస్ విద్యార్థులను ఉత్సాహపరిచింది.ఈ కార్యక్రమంలో.. అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్,ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్,ఆర్ ఏ సి పి ప్రతాప్, సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్ర సేనా రెడ్డి, రామగుండం సి ఐ ప్రవీణ్ కుమార్ , కమ్యూనికేషన్ ఇన్స్పెక్టర్ రాం ప్రసాద్,ఐటి కోర్ ఇన్స్పెక్టర్ చంద్ర శేఖర్ గౌడ్ , ఫింగర్ ప్రింట్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,ఆర్ ఐ లు దామోదర్ శ్రీనివాస్, వామన మూర్తి,శేఖర్, మల్లేశం,సంపత్,షీ టీమ్స్ ఎస్ ఐ లు ,రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు పోచలింగం,ఆర్ ఎస్ ఐ లు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థుల సౌకర్యార్థం ఆధునిక సదుపాయాలతో.. కూడిన జూనియర్ కళాశాల నిర్మాణం





**- ఎమ్మెల్యే ఎం.ఎస్ రాజ్ ఠాకూర్**

రామగుండం అక్టోబర్ 27,( నిజం న్యూస్)విద్యార్థుల సౌకర్యార్థం ఆధునిక సదుపాయాలతో కూడిన జూనియర్ కళాశాల నిర్మాణం చేపడతామని, రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజ్ ఠాకూర్ అన్నారు.సోమవారం గోదావరిఖనిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణం కోసం ప్రతిపాదిత స్థలాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు.ఈ సందర్భంగా.. ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ,స్థానిక విద్యార్థుల సౌకర్యార్థం ఆధునిక సదుపాయాలతో కూడిన ప్రభుత్వ జూనియర్ కళాశాల త్వరితగతిన నిర్మాణం చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో.. మున్సిపల్ అధికారులు,సింగరేణి అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి





**- అదనపు కలెక్టర్ డి.వేణు**
**- ప్రజావాణి దరఖాస్తులను స్వీకరించిన అదనపు కలెక్టర్**

రామగుండం అక్టోబర్ 27, (నిజం న్యూస్)అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఓదెల మండలం జీలకుంట గ్రామానికి చెందిన దార సతీష్ గ్రామంలోని సర్వే నెంబర్ 563 లో గల 16 గుంటల ప్రభుత్వ భూమి లో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని, వీటిని తొలగించాలని కోరుతూ..దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. పాలకుర్తి మండలం కుక్కల గూడూరు గ్రామానికి చెందిన మంథని లక్ష్మీ అలియాస్ సంధ్య లొంగిపోయిన నక్సలైట్ పునరావాసం క్రింద జీవనోపాధి కోసం కుక్కల గూడూరు గ్రామ శివారు సర్వే నెంబర్ 309 లో 5 ఎకరాల భూమి కేటాయించి పట్టా ఇప్పించాలని కోరుతూ..దరఖాస్తు చేసుకోగా కలెక్టరేట్ ఈ విధానం పరవ్యేక్షకులకు రాస్తూ ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు.రామగుండం మండలం వీర్లపల్లి గ్రామానికి చెందిన భోజరాజు తన బాగోగులు పట్టించుకోకుండా ఇంటిలో నుండి గెంటేసిన తన కుమారుడు శ్రీధర్ పై తల్లిదండ్రులు వృద్ధులు పోషణ సంక్షేమ చట్టం కింద చట్టపరమైన చర్యలు తీసుకొని తనకు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా రెవెన్యూ డివిజన్ అధికారికి రాస్తూ చట్ట ప్రకారం చర్యలు చేపట్టాలని అన్నారు. పెద్దపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కమాన్ వాడ వాస్తవ్యులు వేణు మాధవ్ కమర్షియల్ ఏరియా లోని వెనకాల స్థలం చిత్తడిగా ఉందని,అందులో నుండి పాములు ఇళ్లల్లోకి వస్తున్నాయని,అక్కడ చిత్తడి లేకుండా శుభ్రం చేయాలని కోరుతూ, దరఖాస్తు చేసుకోగా మున్సిపల్ కమిషనర్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.ప్రజావాణి కార్యక్రమంలో.. సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా అమెరికా వెళ్లిన 50 మంది హర్యానా యువకుల బహిష్కరణ

అమెరికాలో అడుగుపెట్టి ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలనుకున్న హర్యానా యువకుల కలలు కల్లలయ్యాయి. అక్రమంగా 'డంకీ' మార్గంలో దేశంలోకి ప్రవేశించేందుకు ప్రయత్నించిన సుమారు 50 మంది యువకులను అమెరికా అధికారులు అరెస్ట్ చేసి, బేడీలతో భారతకు తిప్పి పంపారు. 25 నుంచి 30 ఏళ్ల వయసున్న ఈ యువకులంతా హర్యానాలోని జింద్, కైథల్ జిల్లాలకు చెందిన వారు. ఈ ఘటనలో బాధితుడైన కైథల్ జిల్లాకు చెందిన నరేశ్ కుమార్ అనే యువకుడు తన ఆవేదనను మీడియా ముందు వెల్లడించాడు. "వ్యవసాయ భూమిని అమ్మి ఓ ఏజెంట్కు రూ. 57 లక్షలు ఇచ్చాను. పనామా అడవుల గుండా అమెరికాకు పంపిస్తానని చెప్పాడు. కానీ, సరిహద్దు దాటుతున్నప్పుడు నన్ను అరెస్ట్ చేసి జైల్లో పెట్టారు. 14 నెలల తర్వాత బేడీలతో వెనక్కి పంపారు" అని నరేశ్ వాపోయాడు.

# బయ్యారం ఎంపీడీవోగా దీపిక బాధ్యతలు స్వీకరణ



బయ్యారం:అక్టోబర్.27. (నిజం చెపుతాం)మండలంలో గతంలో ఎంపీడీవో గా పని చేసిన విజయలక్ష్మి ఖమ్మం జిల్లా కు బదిలీపై వెళ్లడంతో,ఆ స్థానంలో ఎర్రబోలు దీపిక బయ్యారం మండల ఎంపీడీవో గా బాధ్యతలను సోమవారం స్వీకరించారు.ఇటీవల విడుదల చేసిన గ్రూప్ వన్ ఫలితాల్లో రాష్ట్రంలో 682 ర్యాంకు సాధించి ఎంపీడీవో గా ఉద్యోగ నియామకం పొందారు.ఇటీవల శిక్షణ పూర్తి చేసుకొని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఉత్తర్వుల మేరకు బయ్యారం ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరించినట్లు తెలిపారు.వీరి స్వస్థలం ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం మాదాపురం గ్రామానికి చెందినవారుగా తెలిపారు.

# బయ్యారంలో హనుమాన్ మాలధారణ స్వీకరించిన భక్తులు



బయ్యారం:అక్టోబర్.27.(నిజం చెపుతాం)బయ్యారం మండల కేంద్రంలోని శ్రీ కోదండరామదేవాలయంలో ఆలయ ప్రధాన అర్చకులు సుదర్శన చార్యులు ఆధ్వర్యంలో మండలంలోని హనుమాన్ భక్తులు స్వామి వారి మాల ధారణ సోమవారం స్వీకరించారు.ఈ సందర్భంగా అర్చకులు సుదర్శన చార్యులు మాట్లాడుతు హనుమాన్ దీక్ష చేస్తూ పల్లెల్లో ఆధ్యాత్మికత వెల్లువిరుస్తుందన్నారు.ఆంజనేయస్వామి పై భక్తి తో భక్తులు పెద్ద సంఖ్యలో దీక్ష స్వీకరిస్తున్నారన్నారు.హనుమాన్ దీక్షను భక్తులు వీలును బట్టి మండల కాలం 41 రోజులు,అర్ధ మండల కాలం 21 రోజులు,పావు మండల కాలం 11 రోజులు ఇలా మాల ధరిస్తున్నారన్నారు.–ఆరోగ్యానికి ఎంతో మేలు...దారావత్ నాగు.హనుమాన్ దీక్ష ఆధ్యాత్మిక భావాలను పెంపొందించడంతో పాటు ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందనీ దారావత్ నాగు అన్నారు.చన్నీటి స్నానంతో రోగాలు దూరమవుతాయని, చెప్పులు లేకుండా నడవడంతో రక్తప్రసరణ మెరుగవుతుంది.ఏకభుక్తంతో శరీర ఆకృతిమారిపోయి సాత్విక ఆహారంతో రోగాలు దరిచేరవు.నేలపై నిద్రించడంతో వెన్నునొప్పి లాంటివి దూరమవుతాయి.నుదుటిపై చందనం ధరించడం ద్వారా నుదిటి మధ్యభాగంలో అతి సున్నితమైన నరాలకు చల్లదనాన్ని ఇస్తుందినీ గురు స్వామి బానోత్ నరేష్ అన్నారు.

# చలో కలెక్టరేట్" ముట్టడి విజయవంతం చేయాలని బిఆర్ఎస్వీ పిలుపు





### - ఫీజు రీయింబర్స్మెంట్ విడుదలకు బిఆర్ఎస్వీ డిమాండ్ %-% విద్యార్థి సమస్యలపై చలో కలెక్టరేట్ పిలుపు

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి అక్టోబర్ 27(నిజం న్యూస్ )నర్సంపేట పట్టణ బిఆర్ఎస్వీ అధ్యక్షులు దేవోజు హేమంత్ గారి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో, ఈ నెల 29న రాష్ట్ర బిఆర్ఎస్వీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న "హలో విద్యార్థి %-% చలో కలెక్టరేట్" ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా నర్సంపేట నియోజకవర్గ బిఆర్ఎస్వీ డివిజన్ కన్వీనర్ సదిరం వినయ్ మరియు పట్టణ విద్యార్థి విభాగం అధ్యక్షుడు దేవోజు హేమంత్ మాట్లాడుతూ %-‾%"బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ద సుదర్శన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు, ఈ నెల 29న జరగనున్న చలో కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని నియోజకవర్గంలోని విద్యార్థులతో కలిసి ఘనవిజయం చేయాలి" అన్నారు.ముఖ్య డిమాండ్లు:పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ మొత్తాన్ని తక్షణం విడుదల చేయాలి.విద్యాశాఖకు మంత్రి లేకపోవడం వల్ల విద్యారంగంలో అనేక సమస్యలు తలెత్తాయి.ఫీజు రీయింబర్స్మెంట్ లేకపోవడంతో విద్యార్థులు పై చదువులు కొనసాగించడంలో తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం తమ మంత్రుల కాంట్రాక్ట్ బిల్లులు క్లియర్ చేసినా, విద్యాసంస్థలకు సంబంధించిన ఫీజు రీయింబర్స్మెంట్ బిల్లులు మాత్రం ఇంకా పెండింగ్లోనే ఉన్నాయి."ప్రభుత్వం పెండింగ్లో ఉన్న ఫీజు బకాయిలను విడుదల చేసే వరకు, బిఆర్ఎస్వీ పోరాటం ఆగదు" అని విద్యార్థి నాయకులు స్పష్టం చేశారు.పాల్గొన్న వారు బానోతు ప్రవీణ్, బానోతు జీవన్, భూక్య ప్రశాంత్,మంకిడి సూర్యప్రకాష్, మంకిడి వికాస్, మంకిడి వెంకటేష్, హరీష్, సోలం శ్రీకాంత్, శివశంకర, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మాజీ దళనేత అశోక్ కు మాతృవియోగం

### - ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సుమన్ రెడ్డి పరామర్శ.



బయ్యారం:అక్టోబర్.27.(నిజం చెపుతాం)మండలంలోని రామచంద్రపురం గ్రామంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ మాజీ దళనేత రాష్ట్ర కార్యదర్శి కుర్సం అశోక్ మాతృమూర్తి కుర్సం సోమక్క (89) సోమవారం అనారోగ్యంతో మృతి చెందారు.మరణవార్త తెలుసుకున్న బయ్యారం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సంకపల్లి సుమన్ రెడ్డి ఇతర సభ్యులు వారి కుటుంబాన్ని పరామర్శించి కుర్సం. సోమక్క పార్థివదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు.మృతురాలికి ముగ్గురు కుమారులు,ఒక కూతురు సతారాములు,ఎర్రయ్య,ఎర్రమ్మ ఉన్నట్లు తెలిపారు.మండలంలో పలువురు రాజకీయ నాయకులు, శ్రేయోభిలాషులు వారి కుటుంబాన్ని పరామర్శించారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు సంపత్ యాదవ్,నాయిని ఇంద్రారెడ్డి,వెంకట్రామ్,స్వామి,ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# మక్కల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



జడ్చర్ల అక్టోబర్ 27 (నిజం చెపుతాం) సోమవారం పిఎసిఎస్ బాదేపల్లి ఆధ్వర్యములో మక్కలు కొనుగోలు కేంద్రాన్ని స్థానిక శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి చేతులమీదుగా ప్రారంభించారు సొసైటీ కి సంబంధించిన పనులు ఏవైనా ఉన్నాయా అని అడుగగా నాగసాల వద్ద నిర్మించిన గోడౌన్ భూమి కి సంబంధించిన ఫైల్ సీసీఎల్ఏలో పెండింగ్ ఉందని తెలుపగా మీరు రండి ఇరువురము కలిసి సి సి ఎల్ ఎ ఆఫీస్ కి వెలుదాము అని ఎమ్మెల్యే అన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్పర్సన్ జ్యోతి అల్వాల్ రెడ్డి మున్సిపల్ చైర్పర్సన్ పుష్పలత పీఏసీఎస్ మార్కెట్ డైరెక్టర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# కళ్యాణ్ లక్ష్మీ -షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

### - పేద కుటుంబాలకు అండగా ప్రభుత్వం ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి



మిడ్జిల్ అక్టోబర్ 27, (నిజం చెపుతాం)సంక్షేమ పథకాలతో ప్రజలతోపాటు నిలుస్తున్న ప్రభుత్వం %-% ఎమ్మెల్యే కళ్యాణ్ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాల ద్వారా ప్రజల ఆర్థిక భారం తగ్గస్తున్న ప్రభుత్వం: ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి శాసనసభ్యులు శ్రీ జనంపల్లి అనిరుద్ రెడ్డి నేడు మిడ్జిల్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో కళ్యాణ లక్ష్మీ మరియు షాదీ ముబారక్ పథకాల కింద లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రభుత్వం సమాజంలోని పేద, మధ్యతరగతి కుటుంబాల ఆర్థిక భారం తగ్గించేందుకు సంక్షేమ పథకాల ద్వారా అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. పేద బాలికల వివాహం సమయంలో తల్లిదండ్రులపై పడే ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాలు ఎంతో మేలు చేస్తున్నాయని తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసి చైర్ పర్సన్ తంగేళ్ల జ్యోతి అల్వాల్ రెడ్డి,తహసీల్దార్ గారు,ఎంపీడీవో,ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# లాటరీ ద్వారా పారదర్శకంగా మద్యం షాపుల కేటాయింపు ఖరారు..





### - స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ

రామగుండం అక్టోబర్ 27, (నిజం న్యూస్)లాటరీ పద్ధతి ద్వారా.. పారదర్శకంగా పెద్దపల్లి జిల్లాలో మద్యం షాపులు కేటాయింపు చేయడం జరిగిందని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తెలిపారు.సోమవారం బంధంపల్లిలోని స్వరూప గార్డెన్స్ లో నిర్వహించిన మద్యం (ఏ4) షాపుల కేటాయింపు ప్రక్రియలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా..స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ మాట్లాడుతూ,జిల్లాలో ఉన్న 74 ఏ 4 మద్యం షాపుల్లో..ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు, గౌడ కులస్థులకు 13 షాపులు,ఎస్సీలకు 8 షాపులు రిజర్వ్ చేసి సదరు షాపులను లాటరీ ద్వారా.. కేటాయించామని అదనపు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఉన్న 74 ఏ4 మద్యం షాపులకు 1507 దరఖాస్తులు వచ్చాయని, దరఖాస్తుదారుల సమక్షంలో పారదర్శకంగా లాటరీ పద్ధతిన మద్యం షాపుల కేటాయింపు చేశామని అన్నారు.మద్యం షాపుల కేటాయింపు మొత్తం ప్రక్రియను వడియోగ్రఫీ చేయడం జరిగిందని అదనపు కలెక్టర్ తెలిపారు. మద్యం షాపులను దక్కించుకున్నవారు ప్రభుత్వం నిర్దేశించిన ఎక్సైజ్ టాక్స్ వార్షిక పన్నులో 6వ వంతు వెంటనే చెల్లించి కన్ఫర్మేషన్ లెటర్ తీసుకోవాలని సూచించడం జరిగిందని అదనపు కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో..

జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ మహిపాల్ రెడ్డి,దరఖాస్తు దారులు,ఎక్సైజ్ శాఖ సిబ్బంది,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గోన్నారు.

# డిసిసి నియామకాలపై మాట మార్చిన కాంగ్రెస్ బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి మరియు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు మోడల శ్రీనివాస్ సాగర్



జడ్చర్ల అక్టోబర్ 27. (నిజం చెపుతాం) డిసిసి నియామకాలపై కాంగ్రెస్ పార్టీ మరోసారి మాట మార్చి ప్రజా ప్రతినిధుల బంధువులకు, వారి కుటుంబాలకు, ఎమ్మెల్యేలకు, కార్పొరేషన్ చైర్మన్ లకు డిసిసి బాధ్యతలు అప్పగించే అవకాశం కూడా ఉందని పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ చెప్పడాన్ని బీసీ సమాజ్ ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించింది.కాంగ్రెస్ పార్టీ రెడ్డిల పార్టీ అని మరోసారి నిరూపించుకుందని ఈరోజు రాష్ట్రంలో ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు ఎక్కువమంది రెడ్డి సామాజిక వర్గానికి చెందినవారు ఉన్నారు మళ్ళీ వారికే డిసిసిల్లో కూడా పెద్దపీట వేసే అవకాశం కనిపిస్తుందని, ఓ పక్క 42% స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లు కల్పించాలని రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు జరుగుతున్న తరుణంలో కూడా కాంగ్రెస్ పార్టీ బీసీలను మరోసారి విస్మరించినట్లే కనిపిస్తుందనీ శ్రీనివాస్ సాగర్ అన్నారు..గతంలో ఒకే కుటుంబంలో జోడు పదవులు ఉండొద్దని చెప్పిన కాంగ్రెస్ పార్టీ, ఎమ్మెల్యేలకు, బంధువులకు డిసిసి పదవులు ఉండవని చెప్పి మాట మార్చి ఈరోజు పార్టీకి సేవలు అందించే వ్యక్తులకు ఎలాంటి అడ్డంకి కాదని అవకాశం లేనివారికి డీసీసీ రూపంలో అవకాశాలు కల్పిస్తామని తెలపడాన్ని బట్టి చూస్తే బీసీలకు మరో సారి అన్యాయం చేసేందుకే అన్నారు.

# పారదర్శకంగా మద్యం దుకాణాల లక్కీడ్రా





### - నిబంధనల మేరకు దుకాణాలు నిర్వహించాలి
### - జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

– ఏ.బి వేడుకల మందిరంలో %ూా%4 మద్యం దుకాణాల టెండర్ లక్కీ డ్రాసోమవారం మద్యం దుకాణాల టెండర్ లక్కీ డ్రా పారదర్శకంగా నిర్వహించామని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ స్పష్టం చేశారు జిల్లాలో 2025- 2027 సంవత్సరం వరకు కొనసాగనున్న మద్యం షాపుల టెండర్ల ఓపెన్ డ్రా జిల్లా కేంద్రంలోని సబ్ జైల్ దగ్గర ఉన్న ఏ.బి వేడుకల మందిరంలో సోమవారం నిర్వహించగా, జిల్లా కలెక్టర్ హాజరయ్యారుఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలో మొత్తం 61 దుకాణాలు ఉన్నాయని, సెప్టెంబర్ 26వ తేదీన టెండర్ నోటిఫికేషన్, అప్లికేషన్లు స్వీకరణ మొదలుపెట్టామని, దరఖాస్తులు ఈ నెల(అక్టోబర్) 23వ తేదీ వరకు స్వీకరించామని తెలిపారు. మొత్తం దరఖాస్తులు 1800 వచ్చాయని వెల్లడించారుడిసెంబర్ 01 వ తేదీ నుంచి నూతన లైసెన్సులతో మద్యం దుకాణాలు కొనసాగనున్నాయని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం దుకాణాలు నిర్వహించాలని ఆదేశించారు. షాపులకు సంబంధించిన లైసెన్స్ ఫీజు చెల్లించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.అనిల్ కుమార్, జిల్లా ఎక్సైజ్ అధికారి కిరణ్ కుమార్, ఎక్సైజ్ సీఐలు చిరంజీవి, నాగేశ్వర్ రావు, బిక్షపతి %ు% అశోక్ మరియు ఎస్ ఐ,లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### - తొర్రూరు ఏపీఎం సునీత.
### - మడిపల్లి గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం.

తొర్రూరు అక్టోబర్ 27(నిజం చెప్పుతాం)మడిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన అవని రైతు నేస్తం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తొర్రూరు మండల ఏపీఎం సునీత అన్నారు. సోమవారం మండలంలోని మడిపల్లి గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏపీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏపీఎం సునీత మాట్లాడుతూ రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండేందుకే మండల సమాఖ్య ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందని అన్నారు. ప్రతి ఒక రైతు క్రమశిక్షణతో నిబంధనలకు అనుగుణంగా ధాన్యాన్ని అధికారులు కొనుగోలు చేస్తారని అన్నారు. వరి ధాన్యం పరంగా ఎవరికి ఎలాంటి సమస్యలు ఉన్న అధికారులపై దురుసుతనంతో ప్రవర్తించకుండా సమన్వయం పాటించి ధాన్యాన్ని కొనుగోలు చేసే విధంగా సహకరించాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో మడిపల్లి గ్రామ మాజీ ఉపసర్పంచ్ నల్గొరి రామలింగం, నలుగురికి సేవ చేయాలనుకునే సేవా తత్పరుడు, రైతు రావుల అనిల్ రెడ్డి, సీసీ దద్దు మహేందర్, చైర్ పర్సన్ లక్ష్మి, ఎఫ్.పి.సి సి.ఈ.ఓ, ఏ.ఈ.ఓ, మదర్ తెరిసా మండల సమాఖ్య అధ్యక్షురాలు కనుక మహాలక్ష్మి, విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్ (వివోఏ) వనిత, మహిళా సంఘం సభ్యులు గ్రామ రైతులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# ప్రశాంతంగా ముగిసిన మద్యం దుకాణాల డ్రా





**- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణబీ అక్టోబర్ 27 (నిజం చెపుతాం)బీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నూతన మద్యం దుకాణాల లైసెన్సుల కేటాయింపు కోసం నిర్వహించిన డ్రా కార్యక్రమం సోమవారం ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిసింది. జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆధ్వర్యంలో కొత్తగూడెం క్లబ్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ జానయ్య తదితర అధికారులు పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ం రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను పూర్తిగా అనుసరించి, మద్యం దుకాణాల లైసెన్సుల కేటాయింపు ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా మరియు నిష్పక్షపాతంగా నిర్వహించామని తెలిపారు. అభ్యర్థులందరికీ సమాన అవకాశాలు కల్పించేందుకు లాటరీ విధానంలో డ్రా నిర్వహించామని, ప్రతి దశలోనూ మానవీయ జోక్యం లేకుండా ప్రక్రియను పూర్తిచేశామని పేర్కొన్నారు.కార్యక్రమం మొత్తం సీసీటీవీ పర్యవేక్షణలో, వీడియో రికార్డింగ్‌తో, ఎల్ఈడి స్క్రీన్ ద్వారా ప్రజల సమక్షంలో స్పష్టమైన నియమ నిబంధనల ప్రకారం నిర్వహించబడిందని తెలిపారు. ఉదయం 11 గంటలకు ప్రారంభమైన డ్రా కార్యక్రమం మధ్యాహ్నం 2 గంటలకు ప్రశాంతంగా ముగిసిందని కలెక్టర్ వివరించారు.జిల్లాలో మొత్తం 3922 దరఖాస్తులు అందగా, 88 దుకాణాల లైసెన్సులు కేటాయించబడ్డాయని కలెక్టర్ వెల్లడించారు. మండలాల వారీగా లైసెన్సుల వివరాలను అధికారికంగా ప్రకటించారు. ఎంపికైన అభ్యర్థులు నిర్దేశిత కాలవ్యవధిలో లైసెన్స్ ఫీజులు చెల్లించి, షాపుల స్థాపనకు సంబంధించిన తదుపరి చర్యలు పూర్తి చేయాలని సూచించారు. మద్యం విక్రయం విషయంలో ప్రభుత్వం నిర్దేశించిన నియమాలు, సమయాలు, పరిమితులు తప్పనిసరిగా పాటించాలని, వాటిని ఉల్లంఘించినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎక్సైజ్ శాఖ ప్రధాన లక్ష్యం ఆదాయం సమీకరణతో పాటు మద్యం నియంత్రణలో చట్టబద్ధమైన పద్ధతులను పాటించడం అని కలెక్టర్ పేర్కొన్నారు. అనుమతి లేకుండా మద్యం విక్రయించే అక్రమ దుకాణాలు, బెల్ట్ షాపులు, నకిలీ మద్యం తయారీ కేంద్రాలపై ప్రత్యేక దాడులు, సర్వేలు కొనసాగుతాయని తెలిపారు. ప్రజలు కూడా సామాజిక బాధ్యతతో ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై అధికారులకు సమాచారం అందించాలని కోరారు. డ్రా కార్యక్రమం ఎటువంటి గందరగోళం లేకుండా, సమగ్రమైన ఏర్పాట్లతో ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిసిందని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంలో అభ్యర్థులు, అధికారులు, సిబ్బంది అందరూ సహకరించినందుకు కలెక్టర్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రహమాన్, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్డెంట్ కరంచంద్ మరియు సంబంధిత శాఖాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం మైనారిటీలను నమ్మించి మోసం చేసింది

**- పాల్గొన మాజీ మంత్రి మహమూద్ అలీ,ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**

షాద్ నగర్ అక్టోబర్ 27( నిజం చెపుతాం)బీ శంషాబాద్ లోని మైఫైర్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన మైనార్టీ సెల్ సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారు మాట్లాడుతూ ఎన్నికల ముందు మైనారిటీలకు ఈ కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు ఇచ్చి గద్దెనెక్కిందని తీరా అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలను అమలు చేయచేయలేదని,గతంలో కెసిఆర్ గారు మైనార్టీలకు అందించిన పథకాలను కూడా ఇవ్వకుండా మైనారిటీలను మోసం చేశారని,మళ్లీ రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని మైనారిటీలకు అన్ని రకాల పథకాలను అమలు చేసుకుందామని భరోసా కల్పించారు.ఈ సమావేశంలో మాజీ హోంమంత్రి మహమూద్



అలీ,ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి బీఆర్ఎస్ నాయకులు ఇబ్రహీం మరియు షాద్నగర్ మైనారిటీ నాయకులు గౌస్ జానీ,అడ్డు, పర్వేజ్, నిజాం మరియు మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు....

# సోనాల అంతరాష్ట్ర రహదారి పై ధర్నా చేసిన సోయా మరియు మొక్కజొన్న రైతులు

**- రోడ్డుపైనే వంట వార్పు ఎమ్మార్వో , ఏవో, సీఐ హామీతో ధర్నా విరమించిన రైతులు.**

నేరడిగొండ అక్టోబర్ 27(నిజం న్యూస్, ప్రతినిధి):సోనాల మండల కేంద్రంలో ఈరోజు సోనాలలో సోయా మరియు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాలని రైతులు మహాధర్నాను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులు పండించిన సోయా మరియు మొక్కజొన్న పంట చేతికొచ్చి ఒకపక్క తడిచి పోతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం నిమ్మకు నీరు ఎత్తినట్లు చూస్తుందని అన్నారు. గతంలో సోనాల మండల కేంద్రంలో పది సంవత్సరాలు కేసీఆర్ బిఆర్ఎస్ ప్రభుత్వం సోనాల మండల కేంద్రంలో కొనుగోలు కేంద్రం ఏర్పాటుచేసి ఎప్పటికప్పుడు దాన్ని కొనుగోలు చేసింది.పది నుంచి 20 రోజుల్లోనే డబ్బులు వేసేవారని, ఇప్పుడు మాత్రం రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయడానికి ముందుకు రాకపోవడం సిగ్గుచేటు అన్నారు. అదేవిధంగా తడిసిన ధాన్యాన్ని ఎటువంటి నిబంధన లేకుండా కొనుగోలు చేయాలని, రైతులకు రావలసిన రైతుబంధు



విడుదల చేయాలని, పత్తి పంటను పాత పద్ధతి ద్వారానే కొనుగోలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు ముత్తన్న, జనార్ధన్ ,ఇర్ల అభిలాష్, భీంరావు పాటిల్, యల్ల సుధీర్ రెడ్డి, హరీష్, లంక లలిత, రామ్ కిషన్, వినోద్, సంజీవరెడ్డి, సుగుణాకర్ తుల .అభిలాష్,రాజన్న, ప్రదీప్, కృష్ణ, ఈశ్వర్, సంతోష్ ఇర్ల శ్రీధర్, నవీన్, శ్రీకాంత్, విట్టల్, మహేష్, ఆసిఫ్ షేక్, శ్రీనివాస్, ఏవిధ గ్రామాల రైతులు ,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరీక్షించాలి

**- అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో అక్టోబర్ 27 (నిజం చెపుతాం) ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ తో కలిసి ఆయన ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించారు ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును పరిశీలించి, తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించి



దరఖాస్తులను అదనపు కలెక్టర్ కు సమర్పించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో ఆర్డీవో రత్నకళ్యాణి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బోథ్ నూతన సీఐ గా భాధ్యతలు స్వీకరించిన డి. గురు స్వామి

బోథ్ అక్టోబర్27(నిజం న్యూస్, ప్రతినిధి): బోథ్ పోలీస్ స్టేషన్ లో బాధ్యతలు స్వీకరించిన సీఐ గురు స్వామి ని స్టేషన్ సిబ్బంది పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ. శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని కోరారు. బోథ్ పోలీస్ స్టేషన్ లో సర్కిల్ ఇన్స్పెక్టర్ గా పనిచేస్తున్న. ఏ. వెంకటేశ్వర్ రావ్ హైదరాబాద్ కు బదిలీ అయ్యారు.




# నిర్మల్ జిల్లా కేంద్రంలో విశ్వ విద్యాలయాన్ని ఏర్పాటు చేయాలి

**- పీజీ కాలేజీ భూములు కబ్జాలకు గురికాకుండా కాపాడవలసిందిగా కోరుతున్నాం**
**- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యూనివర్సిటీ ఏర్పాటుకు కృషి చేయాలని కోరుతున్నాం**
**- నిర్మల్ జిల్లా కేంద్రంలో యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని విద్యార్థి సంఘాల డిమాండ్**



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో అక్టోబర్ 27 (నిజం చెపుతాం) పీజీ కాలేజ్ ని బేస్ చేసుకుని యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో భగత్ సింగ్ భవనంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా విద్యార్థి సంఘ నాయకులు మాట్లాడుతూ.జిల్లా కేంద్రంలో ఉన్న పీజీ కాలేజ్ ని బేస్ చేసుకుని నూతన యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ దిగవత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఏర్పాటు చేస్తానన్న యూనివర్సిటీని ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మల్ జిల్లా కేంద్రంలో యూనివర్సిటీ ఏర్పాటు చేసే దిశగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ నిర్మల్ జిల్లాలో ఉ న్నంత విద్య లేక దూర ప్రాంతాలకు వెళ్లలేక మధ్యలోనే విద్యను ఆపేసే పరిస్థితి ఏర్పడుతుంది కావున జ్ఞాన సరస్వతి పేరిట నిర్మల్ జిల్లా కేంద్రంగా విశ్వవిద్యాలయాలు ఏర్పాటు చేయాలని యూనివర్సిటీ ఏర్పాటయితే యువతకు ఉన్నంత విద్య అందుబాటులో ఉంటుందని స్థానికంగానే ఉన్నంత విద్యను అభ్యసించే అవకాశం ఉంటుంది కావున యూనివర్సిటీ ఏర్పాటు చేయవలసిందిగా ప్రభుత్వాన్ని డిమాండ్ డిమాండ్ చేస్తున్నాం లేనియెడల దశలవారీగా కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం కార్యక్రమంలో విద్యార్థి సంఘ నాయకులు ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ దిగాంబర్ సింగారి వెంకటేష్, పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కైలాస్, బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు పొన్నం శివాజీ గౌడ్ జస్వంత్,రాకేష్, కార్తీక్, రాజు,రంజిత్ కుమార్, రవి,వెంకటేష్, తదితరులు పాల్గొన్నారూ

# అంబేద్కర్ స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయాలి

**- అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు బత్తుల రంజిత్**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో అక్టోబర్ 27 (నిజం చెపుతాం)నిర్మల్ జిల్లాలోని దివ్యనగర్ లో గల 534 సర్వేనెంబర్ లోనీ ప్రభుత్వ భూమిలో అంబేద్కర్ స్టడీ సర్కిల్ నీ ఏర్పాటు చేయాలని జిల్లా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు బత్తుల రంజిత్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ కి వినతి పత్రం అందజేశారు రాష్ట్ర ఉపాధ్యక్షులు కుంటోల్ల వెంకటస్వామి స్వామి మాట్లాడుతూ జిల్లా లోని నిరుద్యోగ యువతి యువకులకు ఉపయోగపడే విధంగా జిల్లా కి స్టడీ సర్కిల్ ని కేటాయించాలని వారు కోరారు ఈ సందర్భంగా



జిల్లా ఉపాధ్యక్షులు ఈ పురుషోత్తం, ఆకుల రమేష్,మదస్తు భూమేష్, శ్రీనివాస్ తదితర నాయకులు పాల్గొన్నారు

# కేంద్రం సోయా మద్దతు ధర ప్రకటించి కొనుగోలు చేయకపోవడం మోసమే

**- రాష్ట్ర ప్రభుత్వమే సోయా కొనుగోలు చేస్తుంది**
**- బోథ్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆడే గజేందర్**



నేరడిగొండ అక్టోబర్ 27 (నిజం న్యూస్, ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర రైతాంగం పై తీవ్ర వివక్ష చూపుతున్న కేంద్ర ప్రభుత్వం మరొక్కసారి రైతుల్ని నట్టేట ముంచడానికి సిద్ధమైందని బోథ్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆడే గజేందర్ విమర్శించారు.అన్ని పంటలతో పాటు సోయ పంటకు మద్దతు ధర ప్రకటించి కొనుగోలు చేయలేమని చేతులెత్తేయడం రైతులని నిండా ముంచడమే అవుతుందని, ఇప్పటికైనా నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం రైతు పక్షపాతి కాదని గుర్తుంచుకోవాలని గ్రామాల్లోకి వచ్చిన బిజెపి నాయకులు నిలదీయాలని ఆడ గజేందర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈరోజు ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ముఖ్యమంత్రి కార్యాలయానికి ఆదిలాబాద్ జిల్లా రైతాంగ పరిస్థితి గురించి కొనుగోలు చేసే విధంగా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తికి రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని తెలియజేశారు.రెండు మూడు రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వమే మార్క్ఫెడ్ ద్వారా పూర్తిస్థాయి సోయపంట కొనుగోలు షెడ్యూల్ విడుదల చేస్తుందని రైతులెవ్వరు అధైర్య పడి దళారులకు పంటను అమ్ముకోవడం చేయవద్దు అని తెలిపారు.

# వాసవి నగర్‌లో వాటర్ ట్యాంక్ శంకుస్థాపన





**- రూ. 30 లక్షల వ్యయంతో 40 వేల లీటర్ల సామర్థ్యం గల ట్యాంక్ నిర్మాణం**
**- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శంకుస్థాపన**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధిబీ అక్టోబర్ 27 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం వాసవి నగర్‌లో 30 లక్షల రూపాయల అంచనా వ్యయంతో 40 వేల లీటర్ల సామర్థ్యం గల వాటర్ ట్యాంక్ నిర్మాణానికి పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వాసవి నగర్ ప్రజల తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. గ్రామ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా యుద్ధ ప్రాతిపదికన ట్యాంక్ నిర్మాణ పనులను పూర్తి చేసి త్వరలోనే ప్రజల వినియోగానికి అందుబాటులోకి తేవాలని అధికారులు ఆదేశించినట్లు తెలిపారు.తరువాత ట్యాంక్ నిర్మాణ ప్రాంతంలో పచ్చదనం కోసం మొక్కలు నాటే కార్యక్రమంలో కూడా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఏఈ రామారావు, ఎంపీఓ అరుంధతి, డి.బ్రహ్మదేవ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పీరినాకి నవీన్, టౌన్ అధ్యక్షుడు శివ సైదులు, మహిళా అధ్యక్షురాలు కూరపాటి సౌజన్య, శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు, పినపాక నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తరుణ్ రెడ్డి, 14వ వార్డ్ అధ్యక్షుడు దుగ్గంపూడి ఈశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

నాగారం అక్టోబర్ 27. నిజం చెపుతాం నాగారం మండల కేంద్రం తో పాటు మండల పరిధిలోని వర్ధమానుకోట, శాంతి నగర్,గ్రామాలలో ఐకిపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం తిరుమలగిరి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ చామంతి నరేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించి మద్దతు ధర పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం పొన్నం వెంకన్న నాయకులు ఆకుల బుచ్చిబాబు, ఇంద్రసేనారెడ్డి, ఎలమకంటి సోమయ్య, బండ గొర్ల జనార్ధన్, కన్నెబోయిన వెంకట భిక్షం, కండె అంజయ్య, సైదులు, వలి జాని హుస్సేన్ నిర్వాహకులు పాల్వాయి సైదమ్మ కడియం విజయలక్ష్మి మేడి సరిత వడ్డే రేణుక మల్లెపాక



సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

# కార్తీక మాస పుణ్యాలు ప్రజలందరికీ కలగాలి

**- అయ్యప్ప స్వాముల దీక్షలు విజయవంతం కావాలి-**

**- ఆధ్యాత్మికతకు మారుపేరు కార్తీక మాసం-**



కోదాడ, అక్టోబర్ 27 ( నిజం చెపుతాం )అయ్యప్ప స్వామి ఆలయంలోని శివాలయంలో మాజీ సర్పంచ్ లు ఎర్నేని దంపతుల ప్రత్యేక పూజలుకార్తీక మాస పుణ్యాలు ప్రజలందరికీ కలగాలని కోదాడ మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు అన్నారు. సోమవారం తెల్లవారుజామున కోదాడ పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలోని శివాలయంలో ఆయన కుటుంబ సభ్యులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆధ్యాత్మికతకు మారుపేరు కార్తీక మాసం అన్నారు. కార్తీక మాసంలో పూజలు పుణ్యస్నానాలు ఉపవాసాలు ఆచరిస్తే మానసిక ప్రశాంతతతో పాటు ఆయు ఆరోగ్యం కలుగుతాయని పూర్వీకుల నుండి వస్తున్న ఆచారం అన్నారు సమాజ సంక్షేమానికే పూర్వీకుల ఆచారాలు ఉన్నాయని పేర్కొన్నారు అయ్యప్ప స్వాముల దీక్షలు విజయవంతం కావాలన్నారు అనంతరం అయ్యప్ప స్వాములకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శివ స్వాములు,అయ్యప్ప స్వాములు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# అక్టోబర్ 31న నేలకొండపల్లి మార్కెట్ యార్డులో నిర్వహించే రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయండి.

**- ఖమ్మం రూరల్ ఏసీపి. తిరుపతిరెడ్డి.**



పాలేరు, నేలకొండపల్లి. అక్టోబర్ 27 ( నిజం చెపుతాం న్యూస్ )పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా ఈనెల 31 నేలకొండపల్లి మార్కెట్ యార్డులో నిర్వహించే రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి అన్నారు. సోమవారం నేలకొండపల్లి మండల పోలీస్ స్టేషన్ ఆవరణలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఏసీపీ మాట్లాడుతూ, ఈ రక్తదాన శిబిరానికి ప్రజా ప్రతినిధులు, యువతీ, యువకులు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి సీఐ.సంజీవ్, ముదిగొండ సీఐ మురళి , స్థానిక ఎస్సై పి. సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైఫల్యం అధికారుల నిర్లక్ష్యం... ప్రజలకు శాపమే

**- యాసంగి బోనస్ డబ్బులు పడేనా?**

**- యాసంగి బోనస్ డబ్బులు పడేదాకా ఐకెపిలను ఆపాలి.**

**అన్నెం అంజిరెడ్డి-**



కోదాడ, అక్టోబర్ 27( నిజం చెపుతాం )యాసంగి బోనస్ డబ్బులు రైతులకి తక్షణమే వేసి ఖరీఫ్ వడ్లను తీసుకోవాలని బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు అన్నెం అంజిరెడ్డి అన్నారు. మండల పరిధిలోని రామలక్ష్మీపురం గ్రామానికి చెందిన అంజి రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు కింటాకు 500 రూపాయలు బోనస్ ఇస్తానని యాసంగి వడ్లకు ఇంతవరకు వేయలేదని దీనికి ప్రభుత్వ వైఫల్యం అధికారుల నిర్లక్ష్యమా అని అన్నారు. ఖరీఫ్ పంట కొనుగోలు కంటే ముందే యాసంగి బోనస్ రైతులకు వేయాలని అన్నారు. రైతులు సన్న రకం దాన్యం వేయడం వలన పెట్టుబడి ఎక్కువ వస్తుందని అన్నారు. తక్షణమే యాసంగి బోనస్ వేసి రైతులను ఆదుకోవాలని అన్నారు.

# ఉరి వేసుకుని ప్రభుత్వ ఉద్యోగిని ఆత్మహత్య



జడ్చర్ల అక్టోబర్ 27 (నిజం చెపుతాం) ఇంట్లో ఎవరూ లేని సమయంలో చీరతోఉరేసుకుని పంచాయతీ కార్యదర్శి ఆత్మహత్య చేసుకున్న ఘటన జడ్చర్ల మున్సిపాలిటీలో సోమవారం చోటు చేసుకుంది. పోలీసులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. అడ్డాకల్ మండలానికి చెందిన రాజశ్రీ(39) నారాయణపేటకు చెందిన శ్యాంసుందర్ను వివాహం చేసుకొని జీవనం కొనసాగిస్తున్నారు. పంచాయతీ కార్యదర్శి గా మిడ్జిల్ మండలం వెలుగొమ్ముల గ్రామంలో విధులు నిర్వహిస్తున్న రాజశ్రీ తన ఇద్దరు పిల్లలతో కలిసి జడ్చర్లలో పట్టణంలోని మూడో వార్డులోని వెంకటేశ్వర కాలనీలో అద్దె ఇంట్లో నివాసం ఉంటుంది. సోమవారం ఉదయం ఇద్దరు పిల్లలను పాఠశాలకు పంపించిన రాజశ్రీ ఇంట్లోనే చీరతో ఫ్యాన్ కు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది.పాఠశాల నుండి ఇంటికి వచ్చిన ఇద్దరు పిల్లలు తమ తల్లి తలుపు తీయకపోవడంతో ఇంటి ఓనర్ కు చెప్పారు. ఈ తరుణంలో ఆయన కిటికీలో చూడగా రాజశ్రీ అప్పటికే ఫ్యాన్ కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకొని చనిపోయి ఉంది. ఈ విషయాన్ని ఇంటి ఓనర్ స్థానిక పోలీసులకు సమాచారం అందించడంతో ఘటన స్థలానికి చేరుకున్న ఎస్సై మల్లేష్ ఫ్యాన్ కు వేలాడుతున్న రాజశ్రీ మృతదేహాన్ని కిందకు దించారు. కాగా రాజశ్రీ ఎవరితోనో వీడియో కాల్ మాట్లాడినట్లు వాట్సాప్ లో చాట్ చేసినట్లు పోలీసులు గుర్తించారు. ఈ క్రమంలోనే రాజశ్రీ ఆత్మహత్య చేసుకున్నాక ఎవరో ఇంటికి వచ్చి తలుపులు తట్టి కిటికీలో నుంచి చూసి వెళ్లినట్లు సీసీ కెమెరాలో రికార్డు అయినట్లు సమాచారం. రాజశ్రీ ఆత్మహత్యకు కారణం ఇల్లీగల్ ఎఫైర్ ఆ లేక మరేమైనా కారణాలు ఉన్నాయా? అసలు రాజశ్రీ ఇంటి తలుపులు కొట్టి కిటికీలో నుంచి చూసి వెళ్లిపోయింది ఎవరు? అని పలువురు చర్చించుకుంటున్నారు.కాగా, రాజశ్రీ భర్త శ్యాంసుందర్ నారాయణపేట లో మెడికల్ షాప్ నడుపుతూ ఉంటాడని అప్పుడప్పుడు భార్య వద్దకు వచ్చి పోయేవాడని స్థానికులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు సిసి ఫుటేజ్ తో పాటు రాజశ్రీ ఫోన్ వీడియో కాల్ చాటింగ్ ఆధారంగా దర్యాప్తు చేపట్టనున్నారు. ఈ విషయం తెలిసిన మిడ్జిల్ మండలం ఎంపీడీవో తోపాటు కార్యాలయ సిబ్బంది దిగ్భ్రాంతికి లోనయ్యారు. వెలుగముల గ్రామంలో విధులు నిర్వహిస్తూ అందరితో అన్యోన్యంగా ఉండే రాజశ్రీ ఆత్మహత్యకు పాల్పడిన విషయం తెలిసిన గ్రామస్తులు విచారం వ్యక్తం చేశారు.

# రాయునిగూడెం సహకార సంఘం లో రైతులకు ఎరువుల పంపిణీ కార్డు పంపిణీ



గరిడేపల్లి అక్టోబర్ 27 (నిజం చెపుతాం) ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం రాయని గూడెం ప్రధాన కార్యాలయం కీతవారిగూడెం నందు రైతుల కోసం సోమవారం రోజు ఎరువుల సరఫరా కార్డు పంపిణీ చేయడం జరిగినది. ఇట్టి కార్యక్రమానికి పిఎసిఎస్ రాయని గూడెం చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ అధ్యక్షత వహించి పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు బాల్దూరి అంజయ్య, పోటు నాగేశ్వరరావు మరియు సంఘ సీఈవో నిడిగొండ కనకయ్య, సిబ్బంది కాత్రేవుల లక్ష్మయ్య, పాలేల్లి అంజయ్య, దొంగరి శ్రీను, నకిరేకంటి సాయిలు, కేశగాని హరీష్ మరియు రైతులు ముత్తినేని సుబ్బయ్య, ముత్తినేని కోటేశ్వరరావు, దొంగరి కోటయ్య చిత్తలూరు వీరస్వామి, ముత్తినేని రామయ్య, జుట్టుకొండ లక్ష్మయ్య, కీత రమేష్, షేక్ నాగుల్ మీరా, కీత అంజయ్య, కీత వెంకటేశ్వర్లు, జుట్టుకొండ సైదయ్య, ముత్తినేని సైదులు తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన.

**-కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా ప్రవీణ్ నాయక్.**



బయ్యారం:అక్టోబర్.27. (నిజం చెపుతాం) బయ్యారం మండలం కొత్తపేట-గంధంపల్లి గ్రామంలో మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ ఎంపీ 5 లక్షల నిధులతో ముత్యాలమ్మ గుడి కమ్యూనిటీ హాల్ మంజూరు చేశారు.ఈ నూతన గుడి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి భూక్యా ప్రవీణ్ నాయక్ సోమవారం శంకుస్థాపన చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ ఇల్లందు శాసన సభ్యులు కోరం కనకయ్య సహకారంతో కమ్యూనిటీ హాల్ మంజూరు చేసిన ఎంపీ పోరిక బలరాం నాయక్ కి గ్రామస్తుల తరుపున కృతజ్ఞతలు తెలిపారు.భవిష్యత్తులో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తామని,కమ్యూనిటీ హాల్ కు చెందిన నిధులు దగ్గరుండి మంజూరు చేయించిన ఎమ్మెల్యే కి గ్రామస్తులందరూ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు కారుపోతుల రామ్మూర్తి,తీగల వెంకటయ్య,బుర్ర శంకర్,చింతలూరు భాస్కర్,శీలం రంగపతి,బీరవెల్లి అశోక్ రెడ్డి, గూగులోత్ శ్రీనివాసరావు,దానసరి భద్రయ్య,పసుపులేటి సతీష్,తనకంటి రామాచారి తదితరులు పాల్గొన్నారు.

# డిఎస్ఆర్ ట్రస్ట్ఆధ్వర్యంలో రక్తదానం కార్యక్రమం



హుజూర్ నగర్ అక్టోబర్ 27 నిజం చెపుతాం న్యూస్ డి ఎస్ ఆర్ ట్రస్ట్ అధ్యక్షుడు దగ్గు పాటిబాబురావు మాట్లాడుతూ రక్తదానం చేయడం నిర్జీవమవుతున్న మనిషికి జీవాన్ని, జీవితాన్ని దానం చేయండి రక్తదానం చేయండి మానవత్వాన్ని కాపాడండి డి యస్సార్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదానం చేశారు రామకృష్ణ విషయం ట్రస్ట్ చైర్మన్ దగ్గుపాటి బాబురావు మాట్లాడుతూ హుజూర్ నగర్ మున్సిపల్ పరిధిలో ప్రైవేట్ హాస్పిటల్లో వెంకయ్య కి రక్తం అవసరం కాగా పేషెంట్ బాధితులులిడి ఎస్ ఆర్ ట్రస్ట్ చైర్మన్ దగ్గుపాటి బాబురావు కిలి ఫోన్ చేయటంతో వెంటనే స్పందించి రక్తం ఇప్పించడం జరిగింది రక్తం ఇచ్చిన దాత ఉప్పల రామకృష్ణ సుతారి మేస్త్రి శివాలయం బజార్ కి చెందిన రామకృష్ణ ట్రస్ట్ తరఫున ఇప్పటికి 10 వ సారి బి పాజిటివ్ రక్తం ఇవ్వటం డి ఎస్ ఆర్ ట్రస్ట్ తరఫున రామకృష్ణ కృతజ్ఞతలు తెలియజేశారు

# ఈ నెల 31 లోపు యంత్రికరణ కోసం దరఖాస్తు చేసుకోండి

కొత్తగూడెం మండల రిపోర్టర్ అక్టోబర్ 27 నిజం న్యూస్ కొత్తగూడ మండలం రైతులు వ్యవసాయ పనిముట్ల కోసం మీ క్లస్టర్ రైతు వేదిక లో దరఖాస్తు చేసుకోగలరు. బ్యాటిరి స్ప్రేయర్, పవర్ స్ప్రేయర్, ట్రాక్టర్ పని ముట్లు, మరియు స్ట్రా బేలర్ కావలిసిన రైతులు మీ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారులకు సంప్రదించగలరు. %బాజ ,బా% రైతులకు మరియు జనరల్ మహిళా రైతులకు 50% సబ్సిడీ మరియు ఇతరులకు 40% సబ్సిడీ ఉంటుంది. అప్లికేషన్ తీసుకోవటం చివరి తేది ఈ నెల 31.10.2025 లోపు దరఖాస్తు చేసుకోవాలి. పూర్తి వివరాలు కోసం సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులు సంప్రదించగలరని మనవి.

నోట్: అప్లికేషన్ ఫారం తో పాటు రైతు ఆధార్ కార్డు, పట్టా పాస్ బుక్ ఇతర అవసరమైన పత్రాలు తీసుకుని రాగలరు.

# రైతు సంఘం సిపిఐఆధ్వర్యంలో ఏడి ఆఫీస్ ముందు ధర్నా



హుజూర్ నగర్ అక్టోబర్ 27 నిజం చెపుతాం న్యూస్ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం సిపిఐ, ఆధ్వర్యంలో హుజూర్నగర్ ఏడి ఆఫీసు ముందు ధర్నా నిర్వహించి మెమోరాల ఇవ్వడం జరిగింది.తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం, సిపిఐ సంయుక్తంగా హుజూర్నగర్ స్థానిక ఏడి కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఏడి రవి వివిధ డిమాండ్ తో కూడిన మెమొరాండాన్ని ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి కంబాల శ్రీనివాస్ సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇటువంటి కాలంలో అకాల వర్షాలకు వరి పంట పడిపోవడంతో రైతులు లక్షలాది రూపాయలు నష్టపోతున్నారు ఇందులో సన్నా చిన్న కారు రైతులు కౌలు రైతులు ఎక్కువగా ఉన్నారు. వ్యవసాయ అధికారులు తక్షణమే క్షేత్రస్థాయిలో పరిశీలించి నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి వారికి నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఎకరాకు 20000 చొప్పున చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. అసలే ఈ సంవత్సరం యూరియా దొరక్క అనేక ఇబ్బందులు పడి పంట చేతికి వచ్చే సమయానికి పంట నష్టపడడం వలన రైతులు ఆర్థికంగా కృంగిపోతున్నారని వారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన బోనస్ 500 రూపాయలు యాసంగి నేటికీ చెల్లించలేదని తక్షణమే రైతుల ఖాతాలో జమ చేయాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో హుజూర్నగర్ రైతు సంఘం అధ్యక్షుడు జక్కుల రమేష్, హుజునారు పట్టణ సిపిఐ సహాయ కార్యదర్శులు మామిడి వెంకయ్య, సోమగాని కృష్ణ, జడ వెంకన్న,చిన్నగాని సైదులు, బత్తిని మల్లయ్య, బాల బోయిన సత్యనారాయణ, బత్తిని శ్రీనివాస్, దొంతగాని వెంకటేశ్వర్లు, గుజ్జుల షంబిరెడ్డి, దొంతగాని వెంకటేశ్వర్లు, దేవరం శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారూ

# కామ్రేడ్ కుర్సం సమ్మకకు విప్లవ జోహార్లు.





**- నివాళులు అర్పించిన కమ్యూనిస్టులు..**

బయ్యారం:అక్టోబర్. 27.(నిజం చెపుతాం)మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం రామగుండల గ్రామానికి చెందిన కుర్సం సమ్మక్క (90) అనారోగ్యంతో ఈరోజు సోమవారం తెల్లవారుజామున తుది శ్వాస విడిచారు. కుర్సం సమ్మక్కకు పదిమంది సంతానం ఇందులో ఆరుగురు సంతానం ఇప్పటికే మరణించినారు. ఈ సంతానంలో చిన్న కుమారుడైన కుర్సం అశోక్ తన చిన్న వయసులోనే ప్రజా ఉద్యమంలోకి వచ్చి 42 సంవత్సరాల పాటు రహస్యంగా అజ్ఞాత జీవితం గడిపారు. సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా పనిచేస్తున్నారు. కామ్రేడ్ కుర్సం సమ్మక్క కు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ తరుపున ఎర్రజెండా కప్పి నివాళు లర్పించడం జరిగింది. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసి మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి సనప పొమ్మయ్య అధ్యక్షతన జరిగిన సంతాప కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు కామ్రేడ్ కె అనంతరెడ్డి మాట్లాడుతూ.... కుర్సం సమ్మక్క ఈరోజు మరణించారు సమ్మక్క కుటుంబం నుండి విప్లవ మార్గంలో తన చిన్న కొడుకుని పంపించి ప్రజా ఉద్యమంలో పనిచేసే విధంగా ప్రోత్సహించింది అన్నారు. తన కొడుకు కామ్రేడ్ అశోక్ అజ్ఞాతంలో ఉండగా పోలీస్ వాళ్లు అనేక విధాలుగా మానసికంగా చిత్రహింసలకు గురిచేసిన మొక్కవోని ధైర్యంతో తన కుమారుని జాడ చెప్పకుండా విప్లవోద్యమానికి ఒక స్ఫూర్తిదాయకంగా నిలబడ్డారని అన్నారు. కామ్రేడ్ సమ్మక్క మరణం విప్లవోద్యమానికి తీరని లోటని ఆమె మనకు అందించిన స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలలో ముందుకు వెళ్లాలని అలాంటప్పుడే ఆమెకు నిజమైన నివాళులు అర్పించిన వాళ్ళమవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ రాష్ట్ర నాయకులు మోడం మల్లేష్, తన సంతాపాన్ని సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి బానోతు ఊక్లా, ఖమ్మం జిల్లా కార్యదర్శి పోలూరు శ్రీనివాస్, పార్టీ ప్రజాసంఘాల జిల్లా రాష్ట్ర నాయకులు ఎస్.కె మదార్, బండపల్లి వెంకటేశ్వర్లు, బానోత్ రామ్ సింగ్, ఎస్ కవిత, కే భాస్కర్ రెడ్డి, ఆరేం కోటమ్మ, హెచ్ యాకయ్య, రామచంద్రు, గణేష్, శివ, నారాయణ, బుజ్జయ్య, పిడిఎస్యు జిల్లా కార్యదర్శి బానోత్ దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గుర్తు తెలియని మృత దేహం లభ్యం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 27 నిజం చెపుతాం నాగోల్ మెట్రో రైల్వే స్టేషన్ కింద 65 -70 సంవత్సరాల వయసులో ఉన్న ఒక మగ మనిషి పడి ఉండగా పెట్రోలింగ్ చేస్తున్న ఉప్పల్ పోలీసులు గమనించి 108 అంబులెన్స్ ను పిలిపించి పరిశీలించగా అప్పటికే అతడు మృతి చెంది ఉన్నాడని తెలపగా అతని గురించి చుట్టూ పక్కల విచారించిన ఎటువంటి సంచారం లేదు.అతని యొక్క వయసు 65-70, మాసిన గడ్డం, గుండ్రటి నల్లటి మొహం, మాసిన బట్టలు, ఇతడు అనారోగ్య సమస్యల వలన మరణించి ఉన్నాడని, తదుపరి చర్య ల కోసం కేస్ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

# మానుకోట పట్టణాన్ని రోల్డ్ మోడల్ చేసి చూపిస్తా





**-ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్**
**-జెసిపి నడిపి తాగునీటి పైపులైన్ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్**

మహబూబాబాద్,అక్టోబర్.27, టౌన్ రిపోర్టర్(నిజం న్యూస్)
సోమవారం తాగునీటి పైపులైన్ పట్టణ కేంద్రంలోని 30వ వార్డులో పనులు మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ ప్రారంభించారు పైపులైన్ పనులు ప్రారంభోత్సవం జెసిబి నడిపి స్థాపన పనులను ప్రారంభించారు.. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ..30వ వార్డు ప్రజలకు మంచినీటి సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు పైప్లైన్ పనులు ప్రారంభించామని ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ తెలిపారు. మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిని అభివృద్ధి చేయాలనే సంకల్పంతో సుమారు 80 కోట్ల రూపాయలు మంజూరు చేసినందుకు ఎమ్మార్వో ఆఫీస్ ఎదుట సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు ఎమ్మెల్యే మాట్లాడుతూ మున్సిపాలిటీ ప్రాంతాన్ని రోల్డ్ మోడల్ గా తీర్చిదిద్దుతానని తెలియజేశారు గత ప్రభుత్వ 50 కోట్ల రూపాయలు మంజూరు చేసిన ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉందని అభివృద్ధి ఏమాత్రం కానరాట్లేదని మాట్లాడారు వారి మాదిరిగా మేము నిర్లక్ష్యం వహించమని అభివృద్ధి చేసి చూపిస్తామని తెలియజేసారు తదుపరి తాసిల్దార్ కార్యాలయంలోకి వెళ్లి శిధిలావస్థలో ఉన్న కార్యాలయాన్ని చూసి పరిశీలించారు వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి కొత్త భవనాన్ని నిర్మిస్తామని తెలియజేశారు సిబ్బంది విధులు సరిగా నిర్వహిస్తున్నారో లేదో ప్రజలకు అందరూ అందుబాటులో ఉంటున్నారా లేదా అని ఎమ్మార్వో చంద్ర రాజేశ్వరరావును అడిగి తెలుసుకున్నారు, సీఎం రేవంత్ రెడ్డి, సీఎం సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి సహకారాలతో కొడంగల్ నియోజకవర్గానికి దీటుగా మహబూబాబాద్ నియోజకవర్గం అభివృద్ధి జరగబోతుందని ఎమ్మెల్యే భూక్య మురళీ నాయక్ తెలిపారు. ఇంకా మూడు సంవత్సరాల పదవి కాలంలో మహబూబాబాద్ అభివృద్ధిలో దూసుకుపోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, జిల్లా నాయకులు నాయకులు, యువజన నాయకులు, మహిళా నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

## తొర్రూర్ లో డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ అయ్యేవరకు పోరాటం ఆగదు.



**- దశల వారీగా పోరాటాన్ని ఉధృతం చేస్తాం.**
**- సిపిఎం పార్టీ తోరూర్ మండల కమిటీ**

తొర్రూరు అక్టోబర్ 27(నిజం చెప్పుతాం)తొర్రూర్ లో నిర్మాణం పూర్తయిన డబల్ బెడ్ రూమ్ ఇండ్ల ను అర్హులైన పేదలకు పంచాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పేదలతో డబుల్ బెడ్రూంలో దగ్గర ఆందోళన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్ సిపిఎం తోరూర్ మండల కార్యదర్శి ఎండి యాకూబ్ డోనక దర్గయ్య కొమనబోయిన యాకయ్య, సోమయ్య అమీర్ తదితరులు పాల్గొని మాట్లాడడం జరిగింది.

## టీబి వ్యాధిని ముందస్తుగా గుర్తించాలి





**- జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్**

మహబూబాబాద్,అక్టోబర్.27, టౌన్ రిపోర్టర్(నిజం న్యూస్)ముందస్తు టి బి నిర్ధారణ పరీక్షల శిక్షణ కార్యక్రమం లో భాగంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్యం శాఖ అధికారి డా, రవి రాథోడ్ మాట్లాడుతూ టి బి వ్యాధిని అరికట్టడం లో భాగంగా 2025 వరకు టిబి రహిత జిల్లా గా నిర్మాణం చేయటం కోసం అందరూ కలిసి పనిచేయాలని చూచించారు టీబీ మందులు వాడుతున్న కుటుంబ సభ్యులకు ఇగ్రా పరీక్ష చేయడం ద్వారా ముందస్తు టీబీ ని గుర్తించి టీబీ ఇన్ఫెక్షన్ ఉన్నవారికి మందులు అందించాలని చూచించారు.తధ్వారా టీబీ ని తొందరగా అరికట్టవచ్చని అన్నారు ఈ కార్యక్రమం లో టి బి ప్రోగ్రామ్ అధికారి డా. విజయ్ కుమార్ ల్యాబ్ టెక్నీషన్లు, నర్సింగ్ ఆఫీసర్స్ టీబీ వ్యాధి ముఖ్య సిబ్బంది పాల్గొన్నారు.

## జూకంటి కిష్టయ్య కుటుంబానికి అండగా నిలవాలని నేతల పిలుపు



ఆలేరు అక్టోబర్ 27 (నిజం చెపుతాం)గత 25 సంవత్సరాల క్రితం ఆలేరు రైల్వే గేట్ వద్ద సీపీఐ (ఎం.ఎల్) న్యూ డెమోక్రసీ కార్యాలయం నిర్వహణలో కీలకపాత్ర పోషించిన ఆలేరు ప్రాంతానికి చెందిన జూకంటి కిష్టయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడం తీవ్ర విచారకరమని సీపీఐ (ఎం.ఎల్) న్యూ డెమోక్రసీ మరియు అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) నాయకులు తెలిపారు.సోమవారం నాడు కిష్టయ్య కుటుంబాన్ని పరామర్శించిన మామిడాల బిక్షపతి,ఆర్.జనార్ధన్,కల్లెపు అడివయ్య,ఇక్కిరి బీరయ్య,పంజాల మురళి,అలాగే బీ ఆర్ ఎస్ నాయకులు వడ్డేమాన్ కిషన్ లు మాట్లాడుతూ జూకంటి కిష్టయ్య పేదరికంలో ఉన్న కుటుంబానికి సహాయం చేయాల్సిన అవసరాన్ని గుర్తుచేశారు.కుటుంబం ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను పరిగణనలోకి తీసుకుని,స్థానిక ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ప్రభుత్వ స్థాయిలో కుటుంబానికి సహాయం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

## ఓటర్ జాబితా పై బిఎల్ఓలతో అవగాహన సదస్సు



తుర్కపల్లి, అక్టోబర్ 27 (నిజం చెపుతాం) : తుర్కపల్లి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో ఓటర్ జాబితా పై బిఎల్ఓ లతో సమీక్ష సమావేశాన్ని తహసిల్దార్ దేశ్యా నాయక్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 2002లో ఉన్న ఓటర్ లిస్టును పరిశీలించి 2025లో ఉన్న ఓటర్ లిస్ట్ తో మ్యాపింగ్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ కల్పన, ఆర్ఐ జహంగీర్, కంప్యూటర్ ఆపరేటర్ దినేష్, బి ఎల్ ఓ లు పుట్ట సునీత, నారా భాగ్య ,స్వప్న, శంకరమ్మ, లక్ష్మీ, శ్యామల, ఉమా, మాధురి, సంపత్ కుమారి, రాణి, రమాదేవి, మంజుల, యాదగిరి, బాలమణి, సంతోష ,సులోచన, తదితరులు పాల్గొన్నారు.

## ఒంటరి యువకునికి బాసటగా నిలిచిన ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్

సంస్థాన్ నారాయణపురం,అక్టోబర్27,(నిజం చెపుతాం): సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన కిష్టం నరసింహ,తల్లిదండ్రులు ఇద్దరు అకాల మరణం చెందారు.ఈ నేపథ్యంలో ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ ఆ యువకునికి భరోసగా నిలిచి 50 కేజీ మీద ల బియ్యాన్ని అందించారు. మునుముందు ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ అండగా ఉంటుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ సభ్యులు,గ్రామస్తులు, తదితరులు,పాల్గొన్నారు.



## కళేబరాలను తరలించే వాహనాలపై కఠిన చర్యలు తీసుకోవాలి





యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: అక్టోబర్ 27(నిజం చెపుతాం)భారతీయ జనతా పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేయడం జరిగింది. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో ఇటీవల కాలంలో ఆవుల కళేబరాలు తరలిస్తున్న వాహనాలు తరచుగా వెళ్తున్నాయి, ఈ వాహనాలు ఉదయం మరియు రాత్రి వేళల్లో ఎక్కువగా సంచరిస్తూ దుర్వాసనతో పాటు పర్యావరణ కాలుష్యాన్ని కలిగిస్తున్నాయి,ముఖ్యంగా పోలీసు శాఖ పర్యవేక్షణ లేకపోవడం వలన ఈ వాహనాలు నియంత్రణ లేకుండా తిరుగుతున్నాయి వెంటనే గోరక్షణ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని మేము కోరుకుంటున్నామని ఈ పరిస్థితి ప్రజా ఆరోగ్యానికి ముప్పు కలిగిస్తూ... భక్తుల మనోభావాలను కూడా దెబ్బతీస్తుందని అందువల్ల ఈ అంశంపై స్థానిక జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురావడం జరిగింది, ఇలాంటి వాహనాలపై పోలీసుల పర్యవేక్షణ బలోపేతం చేయాలని చట్ట విరుద్ధంగా మాంసం లేదా కళేబరాలను తరలించే వాహనాలపై కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత ప్రాంతాల్లో పర్యావరణ పరిరక్షణ చర్యలు చేపట్టడం వంటి చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రచ్చ శ్రీనివాస్,జిల్లా ప్రధాన కార్యదర్శి కాదురీ అచ్చయ్య,చందా మహేందర్ గుప్తా,జిల్లా కార్యదర్శి లక్ష్మణ్,జిల్లా కోశాధికారి సోమనర్సయ్య,పట్టణ అధ్యక్షుడు రత్నపురం బలరాం,మంగు నర్సింహ రావు,ఆకుతోట రామకృష్ణ,దయ్యాలు కుమార్,కొల్లుజు శ్రవణ్,కనుకుంట్ల రమేష్,కట్టామోజు ఉష కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## కల్లు గీత కార్మిక సంఘం మండల నూతన అధ్యక్షులుగా కొల కృష్ణ గౌడ్



మోటకొండూరు: అక్టోబర్ 27(నిజం చెపుతాం) కల్లు గీత కార్మిక సంఘం మోటకొండూరు మండల నూతన అధ్యక్షులుగా కొల కృష్ణ గౌడ్ ఇటీవల ఎన్నికైన సందర్భంగా అమ్మనబోలు గ్రామ గౌడ సంఘం ఆధ్వర్యంలో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పెద్ద గౌడ్ బబ్బురి సత్యనారాయణ,సింగిల్ విండో బీస కృష్ణంరాజు,ఆలేటి నరసింహులు,బీస బిక్షపతి,బిస నరహరి,మాటూరు శంకరయ్య,నల్లమాస సత్యనారాయణ,ఉప్పునుంతల పాండు,బీస నరహరి,నల్లమాస చంద్రమౌళి కోల బాలరాజు,కోల నరసింహులు,నల్లమాస సిద్ధులు,బూడిద మైసయ్య,రంగు రామచందర్,బీస సత్యనారాయణ,బీస శ్రీను మొగులగాని కాటమయ్య,రంగు మహేష్,బబ్బురి మనోజ్,బీస నరసింహులు,మల్లం కృష్ణ,అయిలి సత్యనారాయణ,నల్లమాస శివ తదితరులు పాల్గొన్నారు.

## కరెంట్ షాక్ తో మృతి చెందిన యువకుడి కుటుంబానికి అండగా నిలిచిన భాస్కర్ ఫౌండేషన్



సంస్థాన్ నారాయణపురం,అక్టోబర్27,(నిజం చెపుతాం): సంస్థాన్ నారాయణపురం గుజ్జ గ్రామానికి చెందిన చేన్నోజు రామాచారి వయస్సు 26, ఇంటి వద్ద ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తో మరణించాడు.ఈ నేపథ్యంలో ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ సభ్యులు ఆ కుటుంబాన్ని పరామర్శించి భరోసగా నిలిచి 5000/%-%,ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు.కుటుంబానికి ఒక క్వింటల్ బియ్యం ఇస్తామని హామీ ఇచ్చి ఒంటరిగా ఉన్న ఆ తల్లికి మునుముందు ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ అండగా ఉంటుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ సభ్యులు బండమీది కిరణ్,ఒర్సు విజయ్,ఎలిజాల శ్రీను,సిలువేరు సతీష్,పోలోజు వెంకటేష్,ఎర్ర పవన్,చాడ లింగస్వామి,చాడ రాములు,చాడ నరసింహ,గ్రామస్తులు,తదితరులు,పాల్గొన్నారు.



## నవంబర్ 2న కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**- చౌటుప్పల్ మండల ప్రజలకు గొప్ప అవకాశం**
**- చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్**
**- ఆకుల ఇంద్రసేనారెడ్డి**



చౌటుప్పల్,అక్టోబర్ 27 (నిజం చెపుతాం): మునుగోడు నియోజకవర్గం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రలో నవంబర్ 2న ఆదివారం రోజున కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో చౌటుప్పల్ మండలంలోని అన్ని గ్రామాలలో నివసించే ప్రజలకు చౌటుప్పల్ మున్సిపల్ పరిధి లక్కారంలోని సాన్ జన్ స్కూల్ ఆవరణలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించబడునని చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్,చౌటుప్పల్ మరియు నారాయణపురం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి తెలిపారు.ఈ వైద్య శిబిరం ఆదివారంఉదయం 9:00 గంటల నుండి ప్రారంభం అవుతుందన్నారు. 50సంవత్సరాల వయసు పైబడిన వారు విధిగా ఆధార్ కార్డుతో పాటు,మీ ఫోన్ నెంబర్,గతంలో మీరు వాడుతున్న మందుల చిట్టిని కూడా వెంట తీసుకురావాలన్నారుకంటి శుక్లాల ఆపరేషన్ అవసరం ఉన్న వారిని గుర్తించి,వెంటనే హైదరాబాద్ తీసుకెళ్లి ఆపరేషన్ చేయించి తీసుకొస్తారన్నారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## న్యూయార్క్ మేయర్ రేసులో అనూహ్య మలుపు

అమెరికా రాజకీయాల్లో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. ఒకప్పుడు డొనాల్డ్ ట్రంప్‌కు మద్దతుదారుగా ఉన్న బిలియనీర్ ఎలాన్ మస్క్, ఇప్పుడు డెమోక్రాటిక్ పార్టీకి చెందిన అభ్యర్థిపై ప్రశంసల వర్షం కురిపించారు. న్యూయార్క్ నగర మేయర్ పదవికి పోటీ పడుతున్న యువ నేత జోహ్రాన్ మమ్దానీ (33)ని ఉద్దేశిస్తూ, “జోహ్రానే డెమోక్రాటిక్ పార్టీ భవిష్యత్తు” అని మస్క్ వ్యాఖ్యానించారు. ఈ అనూహ్య మద్దతు ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా

# పాము కాటుతో ఫొటోగ్రాఫర్ మృతి

భూదాన్ పోచంపల్లి,అక్టోబర్ 27:(నిజం చెపుతాం)మండల కేంద్రానికి చెందిన ప్రముఖ ఫొటోగ్రాఫర్ చెక్క రమేష్ ముదిరాజ్ (37) పాము కాటు కారణంగా చికిత్స పొందుతూ సోమవారం తెల్లవారుజామున గాంధీ ఆసుపత్రిలో మరణించారు. ఈ ఘటన స్థానికంగా విషాద ఛాయలు అలుముకునేలా చేసింది. వివరాల్లోకి వెళితే.. ఈ నెల 13వ తేదీన రమేష్ పొలం గట్టుపై నడుస్తుండగా పాము కాటు వేసింది. వెంటనే చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. అయితే, విష ప్రభావం తీవ్రంగా ఉండటంతో అది ఆయన కిడ్నీలపై ప్రభావం చూపింది. దీంతో మెరుగైన వైద్యం కోసం ఆయనను గాంధీ



ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు.సుదీర్ఘ కాలం పాటు మృత్యువుతో పోరాడిన రమేష్.. పరిస్థితి విషమించడంతో సోమవారం తెల్లవారుజామున 1:15 నిమిషాలకు తుదిశ్వాస విడిచారు. రమేష్ మృతితో ఆయన కుటుంబం శోకసముద్రంలో మునిగిపోయింది. ఆయనకు ఒక కుమారుడు ఉన్నారు. కుటుంబ పెద్దను కోల్పోవడంతో భార్య, కుమారుడు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.మంచి మనసున్న వ్యక్తిగా, మండలంలో ఫొటోగ్రాఫర్‌గా గుర్తింపు పొందిన రమేష్ మరణం పట్ల స్థానికులు, ఫొటోగ్రాఫర్ల సంఘం సభ్యులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు..

# అత్యవసరమైతే తప్పబయటకు వెళ్లవద్దు

**- మండల ప్రజలకు బిక్కవోలు పోలీస్ వారి సూచన**



నిజం చెపుతాం న్యూస్ బిక్కవోలు ప్రతినిధి అక్టోబర్:27తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం :మొ%శీ%థా తుఫాన్ నేపథ్యంలో బిక్కవోలు పోలీసు వారు మండల ప్రజలందరికి ముఖ్యమైన సూచనలు చేశారు వచ్చే రెండు మూడు రోజుల పాటు గాలులు,వర్షాలు తీవ్రంగా ఉండే అవకాశం ఉన్నందువలన బిక్కవోలు మండల ప్రజలందరూ కింది జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలి.అత్యవసరమైతే బయటకు వెళ్లొద్దని,విద్యుత్ తీగలు,చెట్లు,స్తంభాల దగ్గరికి వెళ్లొద్దని,మీ పశువులను సురక్షిత ప్రదేశాలకు తరలించాలని,చెరువులు, వాగులు,నదులు దగ్గరికి వెళ్లరాదని,ఇంటి తలుపులు,కిటికీలు బలంగా మూసి ఉంచమని,తినడానికి కావలసిన నీరు,ఆహారం సిద్ధంగా ఉంచుకోవాలని,గ్రామ సచివాలయం, వీఆర్ఓ,పోలీసు విభాగం సూచనలు తప్పనిసరిగా పాటించాలని,ఏదైనా ప్రమాదం లేదా విద్యుత్ లైన్ తెగడం గమనిస్తే వెంటనే సమాచారం ఇమ్మని,మొ%శీ%థా తుఫాన్ సమయంలో జాగ్రత్తగా ఉండాలని,మీ భద్రత మీ చేతుల్లోనే ఉందని,బిక్కవోలు మండల పోలీస్అధికారుల సూచనలు పాటించమని బిక్కవోలు ఎస్సై రవిచంద్ర కుమార్ కోరారు

# చౌటుప్పల్ లో పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా నేడు మేఘా రక్తదాన శిబిరం

**- వేదిక:గట్టు శ్రీరాములు ఫంక్షన్ హాల్**
**- సిఐ జి.మన్మథ కుమార్**




చౌటుప్పల్,అక్టోబర్27(నిజం చెపుతాం): యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో నేడు ఉదయం 09.00 గంటలకు పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా పట్టణంలోని గట్టు శ్రీరాములు ఫంక్షన్ హాల్ లో మెగా రక్తదానం శిబిరం నిర్వహించబడునని చౌటుప్పల్ సిఐ జి.మన్మథ కుమార్ తెలిపారు.కావున యువతి యువకులు,రాజకీయ నాయకులు,ప్రతి ఒక్కరు ఈ రక్తదాన శిబిరంలో పాల్గొని,ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిఐ మన్మథ కుమార్ ప్రజలను కోరారు.

# బాలుడి అదృశ్యం

చౌటుప్పల్,అక్టోబర్27 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం హనుమాన్ నగర్ లో సామల జ్యోతి,చంద్రమౌళి నివాసం ఉంటున్నారు.వారికి ఒక కూతురు,ఒక కుమారుడు సామల అజయ్ కుమార్(14)లు ఉన్నారు. అజయ్ కుమార్ చదువుకోకుండా తిరుగుతున్నాడు.ఈ నెల16న ఉదయం సుమారు 8:30 గంటల సమయంలో ఆమె కిరాణా షాపు లో డ్యూటీ కి వెళ్ళింది.అప్పుడు వాళ్ళ కొడుకు ఇంట్లోనే ఉ



న్నాడు.ఆమె డ్యూటీ ముగించుకొని సాయంత్రం7:00గంటలకు ఇంటికి రాగా వాళ్ళ కొడుకు ఇంట్లో కనిపించలేదు.చుట్టుపక్కల బంధువుల ఇండ్లలో వెతకగా ఆమె కుమారుని ఆచూకీ లభించలేదు.ఇన్ని రోజులు వెతికినా కూడా ఫలితం లేకపోవడంతో సోమవారం చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ కు వచ్చి తమ కుమారుని ఆచూకీకై దరఖాస్తు చేశారు.ఆమె కుమారుని ఎత్తు 3.5,చామన ఛాయా కలరు గలదన్నారు.పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# మొంథా తుఫానుపై సీఎం చంద్రబాబు నాయుడు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్

**- మొంథా తుఫానుపై సీఎం చంద్రబాబు నాయుడు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కు హాజరైన జిల్లా ఇన్చార్జి మంత్రి నారాయణ..జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ప్రత్యేక అధికారి కృష్ణ తేజ..**

కాకినాడ, అక్టోబర్ 27 నిజం (ప్రతినిధి): మొంథా తుఫాను కారణంగా జిల్లాలో ఒక్క ప్రాణ నష్టం కూడా జరగకుండా పటిష్ట రక్షణ చర్యలు చేపట్టి, అన్ని శాఖల సమన్వయంతో పంట, ఆస్తి నష్టాలను కనిష్ఠ స్థాయికి నియంత్రించాలని జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగూరు నారాయణ అధికారులను ఆదేశించారు. సోమవారం మధ్యాహ్నం కలెక్టరేట్ వివేకానందా హాలులో జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర మున్సిపల్ పరిపాలన, పట్టనాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ మొంథా తుఫాను కాకినాడ సమీపంలో తీరం దాటనుందని వాతావరణ శాఖ జారీ చేసిన హెచ్చరిక నేపథ్యంలో విపత్తు నియంత్రణకు జిల్లా యంత్రాంగం చేపట్టిన చర్యలను, సంసిద్ధతను సమీక్షించి సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతో బాటు జిల్లా తుఫాను ప్రత్యేకాధికారి, పంచాయతీ రాజ్ శాఖ ముఖ్యకార్యదర్శి కృష్ణ తేజ, రాజ్యసభ సభ్యులు సానా సతీష్, ఎంపీలు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, గంటి హరీష్ మాధూర్, ఎమ్మెల్సీలు కర్రి పద్మశ్రీ,, పేరాబత్తుల రాజశేఖరం, ఎమ్మెల్యేలు నిమ్మకాయల చినరాజప్ప, వనమాడి కొండబాబు, డసిసిబి ఛైర్మన్ తుమ్మల బాబు, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ ఛైర్మన్ తోట సుధీర్, మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ పాల్గొన్నారు. సమీక్షలో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి, జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ జి.బిందుమాధవ్ మొంథా తుఫాను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు చేపట్టిన కార్యాచరణలను మంత్రికి వివరించారు. అలాగే మొంథా తుఫాను ఉధృతి 1996లో వచ్చిన తుఫాను స్థాయిలో ఉండే అవకాశం ఉన్నందున నాటి




అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణకు అవసరమైన చర్యలు చేపట్టాలని ప్రజాప్రతినిధులు కోరారు. ఈ సందర్భంగా ఇన్ చారి మంత్రి నారాయణ మాట్లాడుతూ తుఫాను పరిస్థితిపై రాష్ట్ర ముఖ్యమంత్రి ఎప్పటికప్పుడు సమీక్షించి ఆదేశాలు జారీ చేస్తున్నారని, తుఫాను కారణంగా కాకినాడ జిల్లాలో ఒక్క ప్రాణానికి కూడా నష్టం కలుగకుండా అధికారులు పటిష్టమైన రక్షణ, సహాయ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అలాగే తుఫాను కారణంగా పంటలకు, ఆస్తులకు జరిగే నష్టాలను కనిష్ట సాయికి ఉండేలా నియంత్రించాలని కోరారు. అనంతరం ఆయన మీడియా ప్రతినిధులతో సమావేశం నిర్వహించి సమీక్షలో చర్చించిన అంశాలను, మొంథా తుఫానును సమర్థవంతంగా దుర్కొనేందుకు జిల్లాలో చేపట్టిన చర్యలను వివరించారు. –తుఫానుకు సంబంధించి ప్రభుత్వ సంస్థలు, వాతావరణ శాఖ, విపత్తుల నియంత్రణ శాఖ, జిల్లా యంత్రాంగం తెలియజేసే సమాచారాన్నే విశ్వసించాలని ప్రజలకు మంత్రి విజ్ఞప్తి చేశారు. అవాస్తవాలను, ఊహాగానాలను ప్రచారం చేసి ప్రజలను అయోమయానికి, భయాందోళనలకు గురి చేయవద్దని సోషల్ మీడియాకు సూచించారు. –మొంథా తుఫాను సందర్భంగా “ఒక్క ప్రాణం కూడా నష్టం పోకూడదనేదే” ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి నారాణయణ తెలియజేశారు.

# ఎల్ ఈ డి టీవి ని అందజేసిన నేలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు యడవల్లి సైదులు..

పాలేరు, నేలకొండపల్లి. అక్టోబర్ 27 ( నిజం చెపుతాం న్యూస్ )నేర నియంత్రానికి సీసీ కెమెరాలు ఎంత తోడ్పాటున అందిస్తాయని రూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి అన్నారు. పైనంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు యడవల్లి సైదులు 15వేల రూపాయలు విలువచేసే ఎల్ఈడి టీవీ నీ అందజేశారు. నేర నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంత తోడ్పాటున అందిస్తాయని సీసీ కెమెరాలు గ్రామ ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి సిఐ సంజీవ్, ముదిగొండ సీఐ మురళి, ఎస్ఐ సంతోష్, ఏఎస్ఐ, మరియు నేలకొండపల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యడవల్లి నాగరాజు, మారగాని అంజయ్య, యడవల్లి సైదులు, మారగాని గోవర్ధన్, మారగాని సైదులు,



మారగాని ధనమూర్తి, కలకుంట్ల వీరన్న, మారగాని మహేష్, తదితరులు పాల్గొన్నారు..

# మొంథా తుఫాన్ నేపథ్యంలో సర్పంచ్ సతీష్ రావు పూర్తిస్థాయి సమీక్ష

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా(రామచంద్రపురం) చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో.. అక్టోబర్, 27..నిజం చెపుతాం న్యూస్... రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామంలో సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు ఆధ్వర్యంలో పంచాయతీ రెవిన్యూ సచివాలయం సిబ్బంది గ్రామస్థులకు మొంథా తుఫాన్ ప్రభావాన్ని వివరించారు. పూరి గుడిసెలు,శిధిలావస్థలో ఉన్న ఇళ్ళలకు వెళ్లి,గ్రామస్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం, వాతావరణ శాఖ హెచ్చరిక మేరకు గ్రామపంచాయితీ ఆధ్వర్యంలో ముందస్తు పునరావస చర్యలు చేపట్టారు. సర్పంచ్ మాట్లాడుతూ జెడ్ పి పి ఎచ్ స్కూల్,కమ్యూనిటీ హాల్స్ లలో ఉండడానికి అన్ని వసతులతో పాటు భోజనాలు ఏర్పటు చేసామని కావున గ్రామస్థులు ఎక్కడికీ ప్రయాణాలు చేయకుండా సురక్షితమైన ప్రాంతాలలో ఉండాలని, పశువులను కూడా సురక్షితమైన



ప్రాంతాలకు తరలించాలని పేర్కొన్నారు.నేలకొరిగిన పంట పొలాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సబ్బెల్ల ప్రసాద్ రెడ్డి, వి ఆర్ ఓ నరహరశెట్టి సత్తిబాబు, సచివాలయం రెవిన్యూ, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణా జిల్లాపై మొదా తుఫాన్ ప్రభావం





**- ప్రత్యేక అధికారిగా ఆమ్రపాలి**
**- అధికారులతో సమీక్ష**

మచిలీపట్నం, నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరో
కృష్ణా జిల్లాలో మొదా తుఫాన్ ప్రభావం కారణంగా వాతావరణం పూర్తిగా మబ్బుతో కూడిన వాతావరణం నెలకొంది.ఉదయం నుండి చిన్నగా ప్రారంభమైన వర్షం సాయంత్రానికి కాస్త ఎక్కువగా వర్షం ప్రారంభమైంది. తుఫాను ప్రభావంతో అధికార యంత్రాంగం అప్రమత్త మైంది.జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఇప్పటికే అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.జిల్లా రెవిన్యూ యంత్రాంగాన్ని అప్రమత్తత చేశారు.అటు పోలీస్ శాఖ అధికారులతో కలిసి తుఫాన్ ప్రభావం పై తీసుకోవాల్సిన చర్యలు పై చర్చలు జరిపారు.జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు తోకలిసి పలు ప్రాంతాలలో పర్యటించారు.అలాగే తుఫాన్ కారణంగా ప్రభుత్వం పలు జిల్లాలకు ప్రత్యేక అధికారులను నియమించారు.కృష్ణా జిల్లాకు ప్రత్యేక అధికారిగా ఐ.ఎ.ఎస్. అధికారి ఆమ్రపాలి నీ నియమించారు.సోమవారం ఉదయం మచిలీపట్నం కు ఆమ్రపాలి వచ్చారు.ఈ సందర్భంగా అధికారులతో కొద్దిసేపు సమావేశం నిర్వహించారు.అలాగే జిల్లా సంయుక్త కలెక్టర్ ఎం.నవీన్ తో కలిసి తుఫాను పునరావాస కేంద్రాలను సందర్శించారు.బందరు మండలం పరిధిలోని గిలకలదిండి, గరాల దిబ్బ,మంగినిపూడి బీచ్,పెదపట్నం,తదితర ప్రాంతాల్లో పర్యటించారు.ముందస్తు చర్యలు గా ఎటువంటి ఏర్పాట్లు తీసుకుంటున్నారో అధికారుల నుండి వివరాలు తెలుసుకున్నారు.అలాగే అధికారులకు పలు సూచనలు,ఆదేశాలు జారీ చేశారు.ప్రధానంగా ఆహారం,వైద్యం కు సంబంధించిన పూర్తి ఏర్పాట్లు తీసుకోవాలని ఆదేశించారు.కాగా కార్తీక మాసం కావటంతో సముద్రస్నానాలకు భక్తులు పెద్దసంఖ్యలో వచ్చే అవకాశం ఉండటంతో అధికార యంత్రాంగం అప్రమత్తం అయ్యింది.పోలీస్ యంత్రాంగం గట్టి బందోబస్తు ఏర్పాటు చేసింది.సముద్ర స్నానానికి వచ్చిన కొద్దిమంది ప్రజలను పోలీసులు తిరిగి పంపించేశారు.ప్రజలు ఎవ్వరు కూడా సముద్ర స్నానానికి రావద్దని ముందస్తు హెచ్చరికలు జారీ చేశారు.

# యు కొత్తపల్లి మండలం లోతట్టు ప్రాంతాల పర్యటన :గీత

యు కొత్తపల్లి మండలం (నిజం రిపోర్టర్) అక్టోబర్ 27 మొంథా తుపాను నేపథ్యంలో తుపాను బాధిత ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి – మాజీ పార్లమెంట్ సభ్యురాలు మరియు పిఠాపురం నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి వంగా గీతా విశ్వనాథ్ మొంథా తుపాను నేపథ్యంలో తుపాను బాధిత ప్రాంతాలు అయినా పిఠాపురం నియోజకవర్గం ఉప్పాడ కొత్తపల్లి మండలంలో పలు లోతట్టు ప్రాంతాలకి వెళ్లి పర్యటించి అక్కడ ప్రజలుతో మాట్లాడి అప్రమత్తంగా ఉండాలని సూచించారు, అధికారుల సూచన మేరకు బాధితులందరూ పునరావస కేంద్రాలకు వెళ్లాలని సూచించారు, అలాగే వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు అవసరమైన ప్రాంతాల్లో ముందస్తు జాగ్రత్త చర్యలు, సహాయ,



పునరావాస చర్యల్లో ప్రజలకు అండగా ఉండాలని పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమం లో యూ కొత్తపల్లి మండల ముఖ్యనాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

# ఐడిఏ అధ్వర్యంలో తుఫాను జాగ్రత్తల పైన అవగాహన సదస్సు

కాకినాడ, అక్టోబర్ 27 (నిజం ప్రతినిధి):స్థానిక అడబల ట్రస్టు వద్ద కాకినాడ ఐడిఏ అధ్వర్యంలో తుఫాను సమయంలో తీసుకోవలసిన ఆరోగ్య జాగ్రత్తల పైన అవగాహన కల్పించారు. కాకినాడ ఐడిఏ కార్యదర్శి డా.అడ్డాల మాట్లాడుతూ “నీటి భద్రత చాలా ముఖ్యం అని,కాచి చల్లార్చిన నీరు తాగితే మంచిది అని,తుఫాను నీటి వనరులను కలుషితం చేయవచ్చనీ,. కాబట్టి, తాగేందుకు, వంటకు మరియు పళ్లు తోముకోవడానికి కాచి చల్లార్చిన నీటిని



మాత్రమే ఉపయోగించాలని అన్నారు.కనీసం 15 నిమిషాలు నీటిని మరిగించి తీసుకుంటే మంచిదని అన్నారు.వరద నీటిలో నడవకుండా చూసుకోవాలని, ఎందుకంటే అది కలుషితమై ఉండవచ్చనీ అన్నారు.మీకు లేదా మీ కుటుంబ సభ్యులకు అవసరమైన అన్ని మందులను (ముఖ్యంగా దీర్ఘకాలిక వ్యాధులకు) తగినంత పరిమాణంలో నిల్వ చేసుకోవాలని,బ్యాండేజీలు, యాంటీసెప్టిక్ క్రీములు, నొప్పి నివారణ మందులు వంటి వాటితో ప్రథమ చికిత్స పెట్టెను సిద్ధం చేసుకోవాలి అని,తాగునీటిని శుభ్రమైన, మూతలు గల పాత్రల్లో తగినంత నిల్వ చేసుకోవాలనీ,విద్యుత్ సరఫరా ఆగిపోయినా లేదా నీరు కలుషితమైనా ఇది ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాకినాడ ఐడిఏ సభ్యులు అడబల రత్న ప్రసాద్, నిమ్మకాయల వెంకటేశ్వర రావు,ప్రజలు పాల్గొన్నారు.

# కామారెడ్డిలో కానిస్టేబుల్ ఆత్మహత్య

కామరెడ్డి: భార్య కాపురానికి రావటంలేదని మనస్తాపం చెందిన ఏఆర్ కానిస్టేబుల్ ఆత్మహత్య చేసుకున్న సంఘటన కామారెడ్డి జిల్లా, గర్గుల్ శివారులో సోమవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. మద్దికుంట గ్రామానికి చెందిన రేకులపల్లి జీవన్ రెడ్డి(37) ఏఆర్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నాడు. జీవన్ కి ముస్తాబాద్ మండలం మొరాయిపల్లి గ్రామానికి చెందిన చందనతో వివాహం జరిగింది.వీరికి మోక్ష, కృతిక అనే ఇద్దరు అమ్మాయిలు ఉన్నారు. గత రెండు మూడేళ్లుగా దంపతుల మధ్య గొడవలు జరుగగా, ఏడాది క్రితం భార్య తన పుట్టింటికి

# మొంథా తుఫాన్ నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

**- పూర్తి సన్నద్ధతతో ఉండాలని అధికారులను ఆదేశించిన అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి**



నిజం చెపుతాం న్యూస్ అనపర్తి నియోజకవర్గం అక్టోబర్ 27తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం అనపర్తి ఎంపీడీఓ కార్యాలయంలో మొంథా తుఫాన్ను ప్రభావం అధికంగా ఉంటుందన్న వాతావరణం శాఖ హెచ్చరికల నేపథ్యంలో తుఫానును సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు చేసిన ఏర్పాట్లు గురించి అనపర్తి నియోజకవర్గం మండలం స్థాయి అధికారులతో అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించి పలు సలహాలు,సూచనలు చేశారు.ఈ సందర్బంగా శాసనసభ్యులు మాట్లాడుతూ దూసుకొస్తున్న మొంథా తుపాను తీవ్రత దృశ్య రాష్ట్ర ప్రభుత్వం చాలా అప్రమత్తంగా ఉండి, ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవడం జరుగుతుందని,దానిలో భాగంగానే సోమవారం నుంచి తుఫాను ప్రభావం మొదలవుతుందనేది అంచనా ఉన్న నేపథ్యంలో సోమవారం అనపర్తి నియోజకవర్గం లో నాలుగు మండలాలు కు సంబంధించి అధికారులు ఏ విధంగా అప్రమత్తం అయ్యారు,ఏ విధంగా ఎదుర్కోవడానికి సంసిద్ధంగా ఉన్నారనే దానిపైన ఒకసారి సమీక్ష నిర్వహించామన్నారు.అనపర్తి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఈ సమీక్ష నిర్వహించి,నాలుగు మండల అధికారులు ఒక టీం గా ఏర్పడి ప్రభుత్వ సూచనలు మేరకు జిల్లా కలెక్టర్ మార్గ నిర్దేశాలకు అందరూ ఎలెక్ట్ గా ఉన్నారని, వాళ్లకు కొన్ని కొన్ని సూచనలు సలహాలను వారికి కూడా అందించారు.తప్పనిసరిగా ఈ నాలుగు రోజులు అధికారులతో పాటు కూటమి నాయకుల%శీ%దరూ కూడా ప్రజలకు అందుబాటులో ఉండి నిరంతరం 24/7 పర్యవేక్షణ చేసి ఎటువంటి ఇబ్బందికర పరిస్థితులు నియోజకవర్గంలో తలెత్తకుండా చర్యలు తీసుకోవడంలో ముందు జాగ్రత్తలు తీసుకోవడం జరిగిందని తెలియజేశారు .ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల ఎంపీడీఓలు,తహసీల్దార్ లు, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# సర్పంచ్ సతీష్ రావు ఆధ్వర్యంలో సుధాకర్ రెడ్డి బ్రదర్స్‌కి ఆత్మీయ సత్కారం



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో... అక్టోబర్ 27..,నిజం చెపుతాం న్యూస్... రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ మాణిక్యాంబ సమేత భీమేశ్వర స్వామి వారి ఆలయంలో ఉండి వీరభద్రశర్మ బ్రహ్మత్వంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సుధాకర్ రెడ్డి దంపతులు, గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి దంపతులు సౌజన్యంతో ఆలయ ఆవరణలో భారీ అన్న సమారాధన ఏర్పాటు చేశారు. ఈ సందర్బంగా సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు, గ్రామ పెద్దలు చింతపల్లి వీరభద్రరావు, పి.ఏ.సి.ఎస్.డైరెక్టర్ చోడిశెట్టి వీరభద్రరావు,గ్రామస్థులు తదితరులు అన్న సమారాధన కార్యక్రమం ఏర్పాటు చేసిన సుధాకర్ రెడ్డి బ్రదర్స్ ను ఆత్మీయంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# డెమొక్రాటిక్ పార్టీ భవిష్యత్తు జోహ్రాన్ మమ్దానీనే అన్న ఎలాన్ మస్క్

అమెరికా రాజకీయాల్లో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. ఒకప్పుడు డొనాల్డ్ ట్రంప్‌కు మద్దతుదారుగా ఉన్న బిలియనీర్ ఎలాన్ మస్క్, ఇప్పుడు డెమొక్రాటిక్ పార్టీకి చెందిన అభ్యర్థిపై ప్రశంసల వర్షం కురిపించారు. న్యూయార్క్ నగర మేయర్ పదవికి పోటీ పడుతున్న యువ నేత జోహ్రాన్ మమ్దానీ (33)ని ఉద్దేశిస్తూ, "జోహ్రానే డెమొక్రాటిక్ పార్టీ భవిష్యత్తు" అని మస్క్ వ్యాఖ్యానించారు. ఈ అనూహ్య మద్దతు ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

# ప్రజల భద్రతే- కూటమి ప్రభుత్వ తొలి ప్రాధాన్యత

**-మంత్రి సుభాష్**

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో... అక్టోబర్ 27..,నిజం చెపుతాం న్యూస్...బంగాళాఖాతంలో ఏర్పడిన 'మోంథా' తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సోమవారం సందర్శించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం నియోజవర్గం కె గంగవరం మండలం కోటిపల్లిలో ఏర్పాటుచేసిన ప్రభుత్వ పునరావాస కేంద్రంను పరిశీలించారు. కోటిపల్లి పుష్కర ఘాట్లను, రేవును ఆనుకుని ఉన్న వీధులలో తిరిగి ప్రజలను అప్రమత్తం చేశారు. తుఫాను ప్రభావం ఎక్కువగా ఉండే అవకాశాలు ఉండడంతో ప్రజలంతా ఇళ్లలోనే సురక్షితంగా ఉండాలని సూచించారు. పునరావాస కేంద్రాల్లో ఉన్న ప్రజలకు రక్షిత మంచినీరు, ఆహారం, పాలు, తగిన సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. తుఫాను సంబంధిత సమస్యలు ఉంటే కంట్రోల్ రూమ్ కి తెలియజేసి సహాయం పొందాలని సూచించారు. పలువురు ప్రజలతో మాట్లాడి ధైర్యం చెప్పారు. కూటమి ప్రభుత్వం ముందస్తుగా అన్ని రక్షణ చర్యలు తీసుకుందని పేర్కొన్నారు. ఇప్పటికే ప్రతి జిల్లాకు ఒక ప్రత్యేక అధికారులను నియమించామన్నారు. ఆయా జిల్లాల కలెక్టర్లు, అన్ని విభాగాల అధికారులు కూడా తుఫాను సహాయ కార్యక్రమాల్లో నిమగ్నమయ్యారన్నారు. వాతావరణం ప్రశాంతంగా ఉందని అశ్రద్ధ వద్దని, ప్రజల భద్రతే ముఖ్యమన్నారు. ఎలాంటి ఆస్తి, ప్రాణనష్టం జరగకుండా కూటమి ప్రభుత్వం ముందస్తుగా అన్ని చర్యలు తీసుకుందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులందరికీ సెలవులు రద్దు చేయడం జరిగిందన్నారు. గతంలో వచ్చిన హుద్ హుద్, తిథలి తుఫాన్ల అనుభవంతో ఎలాంటి నష్టం జరగకుండా యుద్ధ ప్రాతిపదికన తగు రక్షణ చర్యలు చేపట్టామన్నారు. మంత్రి సుభాష్ వెంట కూటమి పార్టీ సీనియర్ నాయకులు, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం, స్థానిక కూటమి నాయకులు, వెంటూరి వీర్రాఘవులు, కోటిపల్లి సర్పంచ్ పేమ్మాడి బేబీ సత్తిబాబు, బీజేపీ నాయకుడు కర్రి చిట్టిబాబు, కంచుమర్తి బాబురావు, యువ నాయకులు, గొడవర్తి రామకృష్ణ చీకట్ల సోమేష్, చీకట్ల రాము,కోటిపల్లి మత్యకారసొసైటి ప్రెసిడెంట్ ఓలేటి సుబ్రహ్మణ్యం, రెవెన్యూ, పోలీస్, ఇరిగేషన్ అధికారులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రైవేటీకరణతో పేదలకు వైద్య విద్య దూరం

**- బలభద్రపురంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో- మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి**



నిజం చెపుతాం న్యూస్ బిక్కవోలు ప్రతినిధి అక్టోబర్ 27 తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బలభద్రపురం రాష్ట్రంలో పేద విద్యార్థులకు వైద్యవిద్యను, ఉచిత వైద్య సేవలను దూరం చేసే కుట్ర కూటమి ప్రభుత్వ పాలనలో జరుగుతోందని అనపర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి అన్నారు.ప్రభుత్వ మెడికల్ కళాశాలలను పీపీపీ విధానంలో ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టడాన్ని వ్యతిరేకిస్తూ ఆదివారం బిక్కవోలు మండలంలోని బలభద్రపురం గ్రామంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పించి సంతకాలు తీసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదవాడి ఆరోగ్యానికి భరోసా లేదని అన్నారు. ఆరోగ్యశ్రీ నెట్ వర్క్ ఆస్పత్రుల్లో వైద్య సేవలందక ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వ పెద్దలు కనీసం పట్టించుకోవడం లేదని ఆరోపించారు.గత ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రానికి 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు తీసుకొచ్చారని,వాటిలో ఐదు కళాశాలల నిర్మాణం పూర్తయ్యి ప్రస్తుతం తరగతులు జరుగుతున్నాయని తెలిపారు.మిగతా కళాశాలల భవన నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయని, కూటమి ప్రభుత్వం వాటిని పూర్తి చేయకుండా ప్రైవేటు వ్యక్తులకు అప్పగిస్తోందని ప్రజలకు వివరించారు.విజనరీగా చెప్పుకునే చంద్రబాబు తన పాలనలో రాష్ట్రానికి ఒక్క ప్రభుత్వ మెడికల్ కళాశాల కూడా తీసుకురాకపోగా జగన్ తీసుకువచ్చిన కళాశాలలను తన మనుషులకు కట్టబెడుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటికే ఆరోగ్యశ్రీ సేవలు నిలిచిపోయాయని,అయినా ముఖ్యమంత్రి చంద్రబాబు పట్టించుకోవడం లేదన్నారు.ఈ కార్యక్రమంలో పోతుల వరప్రసాద్ రెడ్డి (బుజ్జి)(బిక్కవోలు మండల వైయస్ఆర్‌సీపీ కన్వీనర్), బొడ్డు ముత్యాలరావు (వైయస్ఆర్‌సీపీ రాష్ట్ర బూత్ కమిటీ సెక్రటరీ),గ్రామ శాఖ అధ్యక్షులు కొవ్వూరి వెంకటరామారెడ్డి, ఎంపీటీసీ మేడపాటి ఆనందరెడ్డి,మాజీ శాప్ డైరెక్టర్ గుబ్బల అలేఖ్యలాజర్ బాబు,వైఎస్ఆర్సిపి నాయకులు తేతలి శ్రీనివాసరెడ్డి, కోనాల రామకృష్ణారెడ్డి కర్రి దుర్గారెడ్డి, కర్రి అచ్చిరెడ్డి (నాలుగో వార్డ్ నెంబర్), ద్వారంపూడి చైతన్య బుల్లి స్వామి రెడ్డి,వైఎస్ఆర్ సీపీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని సిఐటియు ఆధ్వర్యంలో జిజిహెచ్ శానిటేషన్ వర్కర్స్ ఆందోళన

**- క్రిస్టల్ ఇంటిగ్రేటెడ్ సర్వీసెస్ లిమిటెడ్ సంస్థ వారు కార్మికల యూనియన్ తో నూతన వేతన ఒప్పందం చేసుకోవాలి**
**- సెప్టెంబర్ నెల జీతం తక్షణమే విడుదల చేయాలని డిమాండ్**




కాకినాడ, అక్టోబర్ 27 (నిజం ప్రతినిధి): పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని సిఐటియు ఆధ్వర్యంలో కాకినాడ జిజిహెచ్ శానిటేషన్ వర్కర్స్ సోమవారం ఉదయం ఆసుపత్రి ప్రాంగణంలో మాతా శిశు విగ్రహం వద్ద ధర్నా చేపట్టి అనంతరం విధులకు హాజరయ్యారు. ఈ సందర్భంగా సిఐటియు నగర కోకన్వీనర్ పలివెల వీరబాబు, యూనియన్ అధ్యక్షుడు సిహెచ్. విజయ్ కుమార్ లు అక్టోబర్ 1 నుండి జిజిహెచ్ లో శానిటేషన్ నిర్వహణ క్రిస్టల్ ఇంటిగ్రేటెడ్ సర్వీసెస్ లిమిటెడ్ సంస్థ కాంట్రాక్ట్ పొందిన నేపథ్యంలో ముందుగానే కార్మికుల డిమాండ్స్ యూనియన్ తరపున రాతపూర్వకంగా అందించడం జరిగిందన్నారు. ఇప్పటివరకు నాలుగు సార్లు కాంట్రాక్ట్ సంస్థతో యూనియన్ ప్రతినిధులు చర్చలు జరిపిన పూర్తిస్థాయిలో జీతం పెంపు గల విషయం తేలలేదన్నారు. సోమవారం చర్చలు పూర్తి చేసి రాతపూర్వక ఒప్పందం చేసుకోవాలని కోరుతున్నామన్నారు. జీతాల విషయమై సూపరిండెంట్ వారిని సంప్రదించగా శానిటేషన్ ఏజెన్సీ కార్మికులు ఈ విషయం తేల్చుకోవాలని రాతపూర్వకంగా తెలియజేశారన్నారు. కాంట్రాక్ట్ సంస్థ మరియు కార్మికుల మధ్య సమస్య పరిష్కారం కానప్పుడు ప్రిన్సిపల్ ఎంప్లాయ్ గా జిజిహెచ్ సూపరింటెండెంట్ వారు జోక్యం చేసుకోవాలని కోరుతున్నామన్నారు. అదేవిధంగా సెప్టెంబర్ నెల జీతం నేటికీ చెల్లించలేదని తెలిపారు. వైద్య, ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు కూడా పెరిగిన ధరలను దృష్టిలో ఉంచుకొని శానిటేషన్ వర్కర్స్ జీతాలు పెరిగే విధంగా ఉత్తర్వులు ఇప్పించాలని కోరుతున్నామన్నారు. ఒప్పందం జరగని పక్షంలో మంగళవారం ఉదయం నుండి ఆందోళన తీవ్రతరం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నగర కన్వీనర్ మలక వెంకటరమణ తో పాటు యూనియన్ నాయకులు జె. శేషు, ఆర్. రమేష్, ఎస్. వాసు, బి. మంగతాయారు, బి. కృష్ణ వేణి, ఎం. రవిబాబు, డి. దుర్గా ప్రసాద్, శ్రీకాంత్, మీసాల కుమారి, ఆర్. తలుపులమ్మ, వివియన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మోటకొండూరు మండలంలో 10 కోట్ల నిధులతో నూతన ప్రభుత్వ భవనాలు

**-ఆలేరు అభివృద్ధికి పూర్తి సహకారం**
**- నూతన భవనాలకు భూమి పూజ చేసిన రోడ్లు భవనాలు,మరియు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**
**- భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి,**
**- ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య**





మోటకొండూరు: అక్టోబర్ 27(నిజం చెపుతాం)మోటకొండూరు మండల అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని,200 కోట్ల నిధులతో ఆర్ &బి రోడ్లు,లింకు రోడ్లు నిర్మాణం చేస్తున్నట్లు రోడ్లు భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ఆయన సోమవారం మోటకొండూరు మండల కేంద్రంలో యాదాద్రి భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి,ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, కలెక్టర్ హనుమంతరావులతో కలిసి సుమారు10 కోట్ల నిధులతో మంజూరైన తహసిల్దార్,మండల పరిషత్ కార్యాలయాలకు భూమిపూజ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గంలో గత రెండు సంవత్సరాలుగా 1000 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. ఆలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అభివృద్ధిలో దూసుకుపోతున్నారని అన్నారు. రాష్ట్రంలో ఆరు గ్యారెంటీ పథకాలు అమలు సక్రమంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పేదోడికి సన్న బియ్యం అందించాలనే సంకల్పంతో మనిషికి ఆరు కిలోల చొప్పున రేషన్ బియ్యం అందిస్తున్నట్లు తెలిపారు. త్వరలో వంగపల్లి నుండి ఖపురాయిపల్లి వరకు 97 కోట్లతో డబుల్ రోడ్డు నిర్మాణం చేపట్టనున్నట్లు,కాటేపల్లి నుండి ఆలేరు వరకు,ఆత్మకూరు నుండి పల్లెపాడు వరకు,ముత్తిరెడ్డి గూడెం నుండి చందేపల్లి వరకు డబుల్ రోడ్డు నిర్మాణ పనులు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. బీర్ల ఐలయ్యకు మోటకొండూరు మండలం గుండెకాయ లాంటివాడని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి అయిలయ్యకు కానుకగా ఇవ్వాళని అన్నారు. ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ...జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో రెండు ఆంబోతులు తిరుగుతున్నాయని కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్చుకోలేక కాంగ్రెస్ పార్టీపై అడ్డగోలు విమర్శలు చేస్తున్నారని అన్నారు. గ్రామాలలో అభివృద్ధిని చూసి తట్టుకోలేక కాంగ్రెస్ పార్టీపై దుష్ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని, డబుల్ బెడ్ రూమ్ ఇస్తానని ఎవ్వరికీ డబుల్ బెడ్ రూమ్ లు ఇళ్ల లేదని అన్నారు.ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ...మోటకొండూరు మండలాన్ని దత్తత తీసుకొని అభివృద్ధిలో ఆలేరు నియోజక వర్గంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతానని అన్నారు. నియోజకవర్గ ప్రజలకు ఏ సమస్య వచ్చినా పరిష్కరించడానికి ముందుంటానని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో రాష్ట్రంలోనే ముందంజలో ఉన్నట్లు తెలిపారు లిల్లీపుట్ నాయకులు తనపై అనవసరమైన ఆరోపణలు చేస్తున్నారని తాను ఎమ్మెల్యే కాకముందే తనకు ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఉన్నదని ఆ కంపెనీ ద్వారా వచ్చే లాభాలలో కోంత సోమ్ము పేద ప్రజల కోరకు సెవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కళ్యాణ లక్ష్మి చెక్కులలో రాష్ట్రంలోనే ఆలేరు నియోజకవర్గంలో ఎక్కువ చెక్కులు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్లు భాస్కరరావు,వీరారెడ్డి,డి ఆర్ డి ఎ పిడి నాగిరెడ్డి,ఆర్డీవో కృష్ణా రెడ్డి,హౌసింగ్ పిడి విజయ్ సింగ్,ఆర్ అండ్ బి ఎస్ ఈ రాంబాబు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు యెల్లంల సంజీవరెడ్డి,డిసిసి అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి,ఆలేరు,మోత్కూర్ మార్కెట్ కమిటీ చైర్మన్లు అయినాల చైతన్య రెడ్డి,విమల,మాజీ వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదార్ గౌడ్,డైరెక్టర్ తండ రంగయ్య,ఎంపీడీవో ఇందిరా,తహసిల్దార్ నాగా దివ్య కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు గంగాపురం మల్లేష్,నాయకులు బీర్ల శంకర్,కొంతం మోహన్ రెడ్డి,భాస్కరుని రఘునాథరాజు,భూమండ శ్రీనివాస్,నెమ్మాని సుబ్రహ్మణ్యం,మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# వనపర్తి మునిసిపాలిటీకి రూ.18.70 కోట్ల యుఐడిఎఫ్ నిధులు మంజూరు

**- వనపర్తి శాసనసభ్యులు మేఘా రెడ్డి**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 27 (నిజం చెపుతాం)పట్టణాభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి.కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో దినదినాభివృద్ధి చెందుతున్న వనపర్తి మునిసిపాలిటీకి తెలంగాణ రాష్ట్ర సర్కార్ మరో రూ. 18 కోట్ల 70 లక్షలను మంజూరు చేసినట్లు వనపర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి గారు పేర్కొన్నారు.యుఐడిఎఫ్ నుంచి మంజూరైన ఈ నిధుల నుంచి వనపర్తి పట్టణంలోని 33 వార్డులలో సి సి రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాలు చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.ఈ నిధుల మంజూరికి సహకరించిన ఇంచార్జ్ మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ కి, జిల్లా మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు కి, వాకిటి శ్రీహరి కి, నాగర్కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి కి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలియజేశారు.

# పారదర్శకంగా మద్యం దుకాణాల కేటాయింపు

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 27 (నిజం చెపుతాం)సోమవారం ఐ.డి. ఒ సి సమావేశ మందిరంలో ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ లాటరీ పద్ధతి ద్వారా డ్రా తీసి దుకాణాల కేటాయింపు కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ మొత్తం 36 దుకాణాలకు గాను 757 దరఖాస్తులు రాగా, వచ్చిన దరఖాస్తులకు అత్యంత పారదర్శకంగా లక్కీ డ్రా పద్ధతిలో దుకాణాలను కేటాయించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. డ్రా అనంతరం లక్కీ డీప్ లో నెంబర్లు వచ్చిన వారు లైసెన్స్ ఫీజులో 1/6 వంతు డబ్బులు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. దీంతో మద్యం దుకాణాలకు డ్రా ప్రక్రియ పూర్తి అయిపోయినట్లు కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి శ్రీనివాస్ ఇతర అధికారులు, దరఖాస్తుదారులు తదితరులు పాల్గొన్నారు.

# అసంపూర్తిగా ఉన్న సిసి రోడ్లను పూర్తి చేయాలి

**- పార్టీ ఎం ఎం కంకర వేసి వదిలేశారు.**
**- బాటసారులకు చాలా ఇబ్బందికరంగా ఉంది**
**- అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్యకు వినతి పత్రం**
**- బీఆర్ఎస్ నాయకులు సూర్యవంశం ముని కుమార్**





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 27 (నిజం చెపుతాం)వనపర్తి పట్టణ కేంద్రంలోని నాలుగవ వార్డ్ పెట్రోల్ బంక్ (నియర్ జమ్మి చెట్టు) దగ్గర ఉన్న నూర్ అహ్మద్ నుండి పర్వతాలు గౌడ్ లైన్ రోడ్డు మరియు కటిక సురేష్ నుండి లక్ష్మయ్య ఇంటి వరకు ఉన్న మట్టి రోడ్లను స్థానంలో సిసి రోడ్లను మూడు రోజుల్లో వేస్తామని చెప్పి సంబంధించిన కాంట్రాక్టర్ ఇండ్ల ముందు ఉన్న మెట్లను తొలగించారు 40 ఎమ్ ఎమ్ కంకర రాయి వేసి వదిలేసి పోయారు దాదాపు మూడు నెలలు కావొస్తుంది అయినా కూడా ఇట్టి రెండు రోడ్లు అసంపూర్తిగా ఉన్నాయి కాలనీలో ఉండే వృద్ధులు, దివ్యాంగులు మరియు చిన్నపిల్లలు కంకర రాళ్లు తగిలి క్రింద పడిపోతున్నారు అదేవిధంగా ఇంటి ముందు ఉన్న మెట్లను తొలగించడం వల్ల ఇంట్లోకి వెళ్లాలంటే చాలా ఇబ్బందికరంగా ఉంది ఇట్టి విషయాన్ని సంబంధించిన మున్సిపల్ కమిషనర్ కి వినతిపత్రం ఇవ్వగా సిసి రోడ్లును సంబంధించిన కాంట్రాక్టర్ చెప్పి వేయిస్తామని చెప్పారు కానీ ఇంతవరకు ఎట్లా ఉందో అదేవిధంగా ఉంది దీనివలన కాలనీ ప్రజలు నడవడానికి రాకపోకలకు ఇబ్బందికరంగా మారింది కావున ఇప్పటికైనా మా కాలనీలో అసంపూర్తిగా 40 ఎమ్ ఎమ్ కంకర వేసి అసంపూర్తిగా వదిలిపెట్టిన రోడ్లను పూర్తిగా చేయాలని ప్రజావాణిలో జిల్లా అదనపు కలెక్టర్ యాదయ్యకు కాలనీవాసులు ఫిర్యాదులో అసంపూర్తిగా ఉన్న సిసి రోడ్లను పూర్తి చేయాలని కలెక్టర్ ను ని కోరడం జరిగింది.

# గాంధీ నగర్ లో లీగల్ సర్వీసెస్ క్లినిక్ ప్రారంభం

**- జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ వి. రజని**





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 27 (నిజం చెపుతాం)సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలో గాంధీనగర్ లోని సి.ఆర్.సి భవనంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జ్ శ్రీమతి వి.రజని లీగల్ సర్వీసెస్ క్లినిక్ ను ప్రారంభించారు. పారా లీగల్ వాలంటీర్ అన్నపూర్ణ కు క్లినిక్ ద్వారా ప్రజలకు అందించవలసిన న్యాయ సేవలను గురించి వివరించారు. అదేవిధంగా న్యాయపరమైన సమస్యలు ఉన్నవారు ప్రతి సోమవారం సి ఆర్ సి భవనంలో ఉన్న లీగల్ సర్వీసెస్ క్లినిక్ లో దరఖాస్తులను అందిస్తే పారా లీగల్ వాలంటీర్ సంస్థకు దరఖాస్తులను అందిస్తారని తెలియజేశారు. సంస్థ బాధితుల దరఖాస్తులను పరిశీలించి న్యాయపరమైన సమస్యలకు సలహాలు, సూచనలు ఇవ్వడంతో పాటు ఉచిత న్యాయ సహాయం అందిస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ రఘు వార్డ్ ఆఫీసర్ ఆకాష్ పారా లీగల్ వాలంటీర్ బంకల రవీందర్, గంధం నాగరాజు, గంధం బాలరాజు పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమమే మా ప్రభుత్వ ధ్యేయం..

- ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం నిరుపేదల కళ్ళల్లో ఆనందం
- ప్రతి అర్హుడికి సొంత ఇల్లు లక్ష్యం
- ఇందిరమ్మ ఇళ్లతో నిరుపేదలకు సొంత గృహం కల నెరవేర్చిన ప్రభుత్వం
- రుద్రారం ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవంలో జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి





**ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 27 (నిజం చెపుతాం)**

నవాబ్ పేట్ మండలంలోని రుద్రారం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిరుపేద కుటుంబాల కోసం నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు ను నేడు జడ్చర్ల శాసనసభ్యులు శ్రీ జనంపల్లి అనిరుద్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పలు పథకాలను అమలు చేస్తోందని, ముఖ్యంగా గృహం లేని నిరుపేదలకు ఇళ్లు కట్టిపెట్టడం ద్వారా నిజమైన సామాజిక న్యాయం జరుగుతోందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్దేశించిన లక్ష్యాల ప్రకారం ప్రతి అర్హుడికి సొంత ఇల్లు అందే వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. రెండో విడతలో 3500 ఇందిరమ్మ ఇల్లు జడ్చర్ల నియోజకవర్గానికి మంజూరు అవుతాయని, మీ గ్రామానికి మరిన్ని ఇందిరమ్మలను మంజూరు చేస్తానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి

**- ఏబీవీపీ వనపర్తి జిల్లా కన్వీనర్ అర్జున్ సాతర్ల**





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 27 (నిజం చెపుతాం)అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) వనపర్తి జిల్లా ఆధ్వర్యంలో రాష్ట్ర శాఖ పిలుపు మేరకు వనపర్తి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు రావాల్సిన ₹8500 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా కన్వీనర్ అర్జున్ సాతర్ల మాట్లాడుతూ, పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ మొత్తాన్ని విడుదల చేసేంత వరకు ఏబీవీపీ పోరాటాన్ని కొనసాగిస్తుందని హెచ్చరించారు. పేద, మధ్యతరగతి విద్యార్థులను ఉన్నత విద్యకు దూరం చేసే కుట్ర ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తోందని విమర్శించారు. రెండు సంవత్సరాలు అవుతున్నా విద్యార్థుల సమస్యలపై ఈ ప్రభుత్వం ఒక్క నిర్ణయం కూడా తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.కళాశాలలో ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల కాలేదని విద్యార్థులను టి సి లు కూడా ఇవ్వని పరిస్థితి కనిపిస్తుంది. కాంగ్రెస్ పార్టీ నాయకులు విద్యార్థుల భవిష్యత్తును దెబ్బతీస్తే రాష్ట్రంలో ఎక్కడ తిరగనివ్వమని హెచ్చరించారు. జూబ్లీహిల్స్ ప్రజలు ఓటు వేసే ముందు ఆలోచించాలని, మీ పిల్లలకు స్కాలర్షిప్ ఇవ్వకుండా విద్యను నిలిపేస్తున్న కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని కోరారు. అలాగే రాష్ట్ర మంత్రులు టెండర్ల మీద, సహచర మంత్రుల మీద కామెంట్లు చేయడంలోనే మునిగిపోయి విద్యార్థుల సమస్యలపై పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. 1200 కోట్లు, 1000 కోట్లు అంటూ బేరాలు ఆడకుండా విద్యార్థులకు రావాల్సిన ప్రతి రూపాయి విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రేవంత్ రెడ్డి గద్దె దింపే వరకు ఏబీవీపీ పోరాటం కొనసాగిస్తుందని ఆయన అన్నారు.ఈ ధర్నాలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జ్ఞానేశ్వర్, శివకుమార్, కొత్తకోట నగర కార్యదర్శి పవన్, పెబ్బేర్ నగర కార్యదర్శి శివతో పాటు బంటి, నితిన్, భరత్, పరమేష్, అనిల్, రూపేష్, కుమార్, అరవింద్, సంతోష్, మోహన్, జగదీష్, జితేందర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల్లోనే పత్తి విక్రయించాలి

**- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 27 (నిజం చెపుతాం) పత్తి రైతులు దళారుల చేతుల్లో మోసపోకుండా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. సోమవారం మహబూబ్ నగర్ గ్రామీణ మండలం, అప్పాయ పల్లి గ్రామంలోని శ్రీ బాలాజీ ఇండస్ట్రస్ దగ్గర సీసీఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని గౌరవ మహబూబ్ నగర్ ఎంపి శ్రీమతి డికె అరుణ తో కలిసి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే పత్తి విక్రయించాలని ఆయన సూచించారు. పత్తికి 8 శాతం తేమ ఉంటే క్వింటాల్‌కు రూ.8110 మద్దతు ధర , 9 శాతం ఉంటే రూ. 8020 వస్తుందన్నారు. 12 శాతం తేమ ఉండే పత్తిని సైతం పత్తి కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేస్తున్నారని ఆయన తెలిపారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పేదలకు 200 యూనిట్‌ల ఉచిత విద్యుత్, రైతులకు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, రేషన్ కార్డుల జారీ, రేషన్ షాపుల్లో సన్నబియ్యం పంపిణీ, మహిళలకు వడ్డీలేని రుణాలు, సన్నవడ్లకు బోనస్ అమలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, నాయకులు గోవింద్ యాదవ్, మన్యం కొండ నరేందర్ రెడ్డి, లీడర్ రఘు వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల త్యాగాలు ఎప్పటికీ చిరస్మరణీయం







**- సైకిల్ ర్యాలీనీ ప్రారంభించి ర్యాలిలో పాల్గొన్న జిల్లా ఎస్పీ**
**- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 27 (నిజం చెపుతాం)జిల్లా పోలీసు కార్యాలయం నుండి ప్రారంభమై బస్టాండ్ నుండి పాలిటెక్నిక్ కళాశాల మైదానం వరకు ఉత్సాహంగా సాగిన సైకిల్ ర్యాలీ.దేశం కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాలు ఎప్పటికీ చిరస్మరణీయం.వారి స్ఫూర్తితో ప్రతి పోలీసు సమాజ సేవలో నిబద్ధతతో ముందుకు సాగి ఈ సైకిల్ ర్యాలీ ద్వారా ప్రజల్లో సామాజిక బాధ్యత, దేశభక్తి స్ఫూర్తి పెంపొందించాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్,ఐపీఎస్ అన్నారు.సోమవారం ఉదయంపోలీసు అమరవీరుల వారోత్సవాల సందర్భంగా వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయం నుండి పాలిటెక్నిక్ కళాశాల వరకు జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీని నిర్వహించారు. జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, ఐపీఎస్ జెండా ఊపి సైకిల్ ర్యాలీని ప్రారంభించి, పోలీసుఅధికారులు, సిబ్బంది, విద్యార్థులు, పాత్రికేయులు, యువతతో కలిసి 200 మందికిపైగా సైకిల్ ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..ప్రజా రక్షణలో, శాంతి భద్రతల పరిరక్షణలో నిబద్ధతతో విధి నిర్వహణ చేస్తూ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా దేశ సైనికుల్లగా ముందుకు సాగుతున్న పోలీసుల కృషి అభినందనీయమని, ప్రజా క్షేమం కోసం పని చేస్తూ అమరులైన వారి త్యాగాలను స్మరించుకునేలా ప్రతి సంవత్సరం పోలీస్ ఫ్లాగ్ డే నిర్వహిస్తున్నామని,అమరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజలతో మరింత మమేకం అవుతూ వారి మన్నలను పొందేలా విధులు నిర్వహిస్తున్నామని, పోలీసు అమరవీరుల త్యాగాలు స్మరిస్తూ వారి ఆశయ సాధన కోసం సమాజంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలగాలని సూచించారు.రక్తం గడ్డ కట్టే చలిలో దురాక్రమణలను అడ్డుకొని దేశం కోసం తమ ప్రాణాలనర్పించిన పోలీసు అమరవీరులను ఎప్పటికీ మరువకూడదని అన్నారు.దేశ అంతర్గత భద్రతలో భాగంగా విధులు నిర్వర్తిస్తూ ప్రతి ఏడాది ఉగ్రవాదుల చేతుల్లో,సంఘ విద్రోహక శక్తుల చేతుల్లో ఎంతోమంది పోలీసులు తమ ప్రాణాలను కోల్పోవడం జరుగుతుందని తెలిపారు.వారందరిని స్మరించుకుంటూ ఈ నెల 21 నుండి 31 వరకు ఈ సంస్మరణ కార్యక్రమాలను జరుపుకుంటున్నామని తెలియజేసారు.విధి నిర్వహణతోపాటు పోలీసు అధికారులు సిబ్బంది తమ దైనందిన జీవితంలో ఏదో ఒక వ్యాయామాన్ని అలవాటు చేసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు.ఈ కార్యక్రమంలో వనపర్తి సాయుధ దళ అదనపు ఎస్పీ, వీరారెడ్డి, వనపర్తి డిఎస్పీ వెంకటేశ్వరరావు, వనపర్తి సిఐ, కృష్ణయ్య, కొత్తకోట సిఐ, రాంబాబు, స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, అప్పలనాయుడు,శ్రీనివాస్, మరియు జిల్లాలోని అన్ని పోలీస్టేషన్ల ఎస్సైలు, యువకులు, విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు పాత్రికేయులు, పోలీసుసిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# రవితేజ 'మాస్ జాతర' సెన్సార్ పనులు పూర్తి




రవితేజ కథానాయకుడిగా, భాను భోగవరపు దర్శకత్వంలో రూపొందిన యాక్షన్ ఎంటర్‌టైనర్ 'మాస్ జాతర' విడుదలకు సిద్ధంగా ఉంది. ఈ చిత్రంలో శ్రీలీల కథానాయికగా నటించగా, సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య నిర్మాతలుగా వ్యవహరించారు.తాజాగా ఈ చిత్రం సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకుని యూ/ఏ సర్టిఫికెట్ పొందింది. ఈ విషయాన్ని ప్రకటిస్తూ చిత్ర బృందం నూతన పోస్టర్‌ను విడుదల చేసింది. "మాస్, ఫన్, యాక్షన్ అన్నీ ఒకే చోట! వినోదాత్మక మాస్ వేవ్‌ను థియేటర్లలో ఆస్వాదించండి" అంటూ పోస్టర్‌లో పేర్కొన్నారు.సినిమా నిడివి 160 నిమిషాలుగా నిర్ణయించబడగా, అక్టోబర్ 31న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. అదే రోజు ప్రీమియర్స్ ప్రదర్శించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. దీనికి సంబంధించిన అనుమతుల కోసం చిత్ర బృందం ప్రయత్నాలు చేస్తోంది.'ధమాకా' చిత్రం తర్వాత రవితేజ – శ్రీలీల జంటగా నటించిన ఈ చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇందులో రవితేజ పోలీస్ అధికారి పాత్రలో కనిపించనున్నారు. అంతేకాకుండా, 'మాస్ జాతర' ట్రైలర్‌ను అక్టోబర్ 27న విడుదల చేయనున్నట్లు చిత్ర యూనిట్ ప్రకటించింది.

## మణిరత్నం సినిమాలో చాన్స్


'థగ్‌లైఫ్'తో ఈ ఏడాది ప్రేక్షకుల ముందుకొచ్చారు దర్శకుడు మణిరత్నం. కమల్‌హాసన్ హీరోగా, త్రిష కృష్ణన్ హీరోయిన్‌గా నటించిన ఈ యాక్షన్ డ్రామా సినిమా ప్రేక్షకుల నుంచి మిశ్రమ స్పందనను దక్కించుకుంది. అయితే, ఇప్పుడు డైరెక్టర్ మణిరత్నం తన తదుపరి సినిమా కోసం సిద్ధమవుతున్నారు. ఈసారి యాక్షన్ డ్రామాతో కాకుండా ప్రేమకథా చిత్రాన్ని రూపొందించనున్నారు.ఈ సినిమాకు ఏఆర్ రెహమాన్ సంగీత సారథ్యం వహిస్తున్నారు. కొడైకెనాల్‌లో స్క్రిప్టు వర్క్ పూర్తయిన ఈ ప్రాజెక్టుకు సంబంధించి లొకేషన్ స్కౌటింగ్ దాదాపు సెట్ అయిందని సమాచారం. షూటింగ్ వచ్చే నెలలో ప్రారంభం కానుంది. ఇందుకు సంబంధించి అధికారిక ప్రకటన కూడా త్వరలో రానుందని టాక్. అయితే, ఇందులో హీరోగా తొలుత ధ్రువ్ విక్రమ్‌ను ఎంపిక చేశారట. కానీ, ఇప్పుడు మరో హీరో కోసం వెతుకుతున్నారని సమాచారం.

## అల్ట్రా న్యూ కాన్సెప్ట్‌తో 'నెపోలియన్ రిటర్న్స్'



ఇంతకుముందు 'నెపోలియన్', 'ప్రతినిధి', 'కొరమీను' చిత్రాలతో ప్రేక్షకులకు ఎంతో దగ్గరయ్యారు రైటర్, డైరెక్టర్ ఆనంద్ రవి. ఇప్పుడాయన యాక్టర్-గా, డైరెక్టర్‌గా మరోసారి యూనిక్, ఫ్రెష్, అల్ట్రా న్యూ కాన్సెప్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఆచార్య క్రియేషన్స్ బ్యానర్‌పై భోగేంద్ర గుప్త నిర్మిస్తున్నారు. ఈ సినిమాకు సంబంధించిన టైటిల్, గ్లింప్స్‌ను మేకర్స్ ఆదివారం విడుదల చేశారు. ఆనంద్ రవి, దివి ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రానికి 'నెపోలియన్ రిటర్న్స్' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. ఈ మేరకు ఆనంద్ రవి తనదైన స్టైల్లో విడుదల చేసిన డిఫరెంట్ ప్రమోషనల్ వీడియోతో సినిమాపై క్యూరియాసిటీ క్రియేట్ అయ్యింది.

## హైదరాబాద్‌లో వీటీ15 షూటింగ్



వరుణ్‌తేజ్ ఇప్పుడు తన 15వ సినిమా కోసం పనిచేస్తున్నారు. ఈ చిత్రాన్ని మేర్లపాక గాంధీ దర్శకత్వంలో యూవీ క్రియేషన్స్, ఫస్ట్‌ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్లపై రూపొందుతోంది. ఇటీవల 'మిరాయ్'తో ప్రేక్షకుల ముందుకు వచ్చిన హీరోయిన్ రితికా నాయక్ ఇందులో కథానాయిక నటిస్తోంది. సత్య ముఖ్యపాత్రలో కనిపించనున్నారు. ప్రస్తుతం 'వీటీ15' అనే మేకింగ్ టైటిల్‌తో ప్రచారంలో ఉన్న ఈ సినిమా వరుణ్ కెరీర్‌లోనే ఎంతో ప్రత్యేకంగా మారుతుందని టీమ్ చెబుతోంది. హారర్ ఇండియన్ బ్యాక్‌డ్రాప్‌లో యూనిక్ కాన్సెప్ట్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమా 'కొరియన్ కనకరాజు' అనే టైటిల్‌తో రానుందని సమాచారం. ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించి మూడు మేజర్ షెడ్యూల్స్‌ను విదేశాల్లో పూర్తిచేశారు.ఇండియాలోని పలు ప్రాంతాల్లోనూ చిత్రీకరణ జరిపారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ హైదరాబాద్‌లో శరవేగంగా జరుగుతోంది. కథానాయకుడు వరుణ్‌తేజ్‌తోపాటు ముఖ్యతారాగణం ఈ షెడ్యూల్ షూటింగ్‌లో పాల్గొంటున్నారు.ఈ షెడ్యూల్‌లో చాలా ముఖ్యమైన సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. ఈ చిత్రానికి థమన్ సంగీతం అందిస్తున్నారు. 'తొలిప్రేమ' తర్వాత వరుణ్, థమన్ కాంబో ఈ సినిమాతో మరోసారి రానుంది. త్వరలోనే మేకర్స్ ఈ సినిమాకు సంబంధించి మరిన్ని అప్డేట్స్‌తో ప్రచార కార్యక్రమానికి తెర తీయనున్నారు.



## ప్రాధాన్యమున్న పాత్రల్లోనే..

'కేజీఎఫ్'తో పాన్‌ఇండియా సక్సెస్ అందుకున్న కన్నడ కస్తూరి శ్రీనిధిశెట్టి. 'కేజీఎఫ్' ఫస్ట్ పార్ట్ విడుదలైన తర్వాత ఏకంగా నాలుగేళ్లు విరామం తీసుకున్న ఈ అమ్మడు మళ్లీ 'కేజీఎఫ్2', 'కోబ్రా'లో నటించింది. ఆ తర్వాత మరో ఛాన్స్ 'హిట్3'లో పొందడానికి మూడేళ్ల సమయం పట్టింది. నాని హీరోగా నటించిన ఈ సినిమాతో తెలుగు తెరకు పరిచ యమైన శ్రీనిధిశెట్టి మంచి గుర్తింపు తెచ్చుకుంది.ఇందులో గ్లామర్‌కు తావు లేకుండా డీసెంట్ రోల్ పోషించి, విమర్శకుల ప్రశంసలందుకుంది. ఇటీవల విడుదలైన 'తెలుసు కదా'లో సిద్దు జొన్నలగడ్డతో కలిసి ప్రేక్షకులను పలుకరించిన సంగతి తెలిసిందే. ఈ సినిమా విడుదలకు ముందే వెంకటేశ్ ప్రాజెక్టులో ఛాన్స్ కొట్టేసిందని ప్రచారం జరిగింది. ఈ ప్రచారానికి బలం చేకూర్చుతూ ఇటీవల శ్రీనిధి పుట్టినరోజు సందర్భంగా ఈ చిత్రబృందం ఆమె తమ సినిమాలో భాగమైనట్టు ప్రకటించింది.మొత్తానికి వెంకీ మామకు జోడీగా శ్రీనిధి ఫైనల్ అయింది. ఇప్పటిదాకా శ్రీనిధిశెట్టి జర్నీని చూస్తూ వస్తున్న విశ్లేషకులు ఈ అమ్మడికి మంచి భవిష్యత్తు ఉందని చెబుతున్నారు. శ్రీనిధి నటనకు ఆస్కారం ఉన్న, తనకు ప్రాధాన్యమున్న పాత్రల్నే ఎంచుకుంటుండటమే ఇందుకు కారణం.

## కుమారి22ఎఫ్ ముస్తాబవుతోంది!

చిన్న సినిమాగా వచ్చి బాక్సాఫీస్‌ను షేక్ చేసిన సినిమాల్లో 'కుమారి 21ఎఫ్' ముఖ్యమైనది. ముంబయి ముద్దుగుమ్మ హెబ్బా పటేల్ తెలుగులో లీడ్ హీరోయిన్‌గా తొలిసారి ఈ సినిమాతోనే సూపర్ హిట్టందుకుంది. రాజ్‌తరుణ్ హీరోగా నటించిన ఈ చిత్రానికి ప్రముఖ దర్శకుడు సుకుమార్ కథనందించగా, పల్నాటి సూర్యప్రతాప్ దర్శకత్వం వహించారు.అప్పట్లో ట్రెండ్ సెట్టర్‌గా నిలిచిన ఈ చిత్రానికి ఇప్పుడు సీక్వెల్ రాబోతుందా? అంటే, ఔననే అంటున్నాయి టాలీవుడ్ వర్గాలు. ఫిలింనగర్ సర్కిల్ కథనాల ప్రకారం.. 'కుమారి 21ఎఫ్' సీక్వెల్‌కు 'కుమారి22ఎఫ్' అనే టైటిల్ కూడా ఫిక్స్ చేశారని టాక్. ఈ సినిమాను సుకుమార్ సతీమణి తబిత తన కొత్త ప్రొడక్షన్ బ్యానర్‌లో నిర్మించనుండటం విశేషం. త్వరలోనే ఈ క్రేజీ సీక్వెల్ ప్రకటన ఉండబోతుందని సమాచారం.డైరెక్టర్ పల్నాటి సూర్య ప్రతాప్ చివరగా '18 పేజెస్' సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చారు. మరి ఈ 'కుమారి 22ఎఫ్'ను ఆయనే డైరెక్ట్ చేస్తాడా..? లేక కొత్త దర్శకుడెవరైనా ఈ ప్రాజెక్టు బాధ్యతలు తీసుకుంటారా..? అనేది తెలియాలంటే అధికారిక ప్రకటన వచ్చేదాకా ఆగాల్సిందే. ఇక హెబ్బా పటేల్.. ఈ సీక్వెల్‌లోనూ టైటిల్ రోల్‌లో కనిపిస్తుందా? అనేది విషయంపైనా స్పష్టత రావాల్సి ఉంది.అయితే, సుకుమార్ ఈ సీక్వెల్ కోసం ఎలాంటి కథను సిద్ధం చేశారనేది ఆసక్తికరంగా మారింది. కాగా సుకుమార్.. ప్రస్తుతం రామ్‌చరణ్‌తో చేయబోతున్న సినిమా ప్రీ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉన్నారు

